# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం | 26 ఏప్రిల్ 2025 | ■ 13 పేజీలు




## మతం కంటే మానవత్వం గొప్పది

■ పహల్గామ్ దాడిని ఖండించిన ముస్లింలు ■ ఉట్నూర్‌లో మైనార్టీల భారీ కొవ్వొత్తుల ర్యాలీ

13







■ పల్లెల్లో మళ్లీ మైక్రో ఫైనాన్స్ దందా

■ గిరిజన గ్రామాలను టార్గెట్ చేస్తూ మైక్రో ఫైనాన్స్ మాఫియా దందా

■ డైలీ, వీక్లీ, మంత్లీ అంటూ వడ్డీ వసూళ్లు..

■ గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో దందా

■ అధిక వడ్డీలతో ప్రజల నడ్డి విరుస్తున్న వైనం

■ చేసిన కష్టమంతా ఫైనాన్స్, వాయిదాలు వడ్డీలకే సరిపోతుందని మహిళల ఆవేదన

■ మైక్రో ఫైనాన్స్ దందాపై పోలీసులు దృష్టి సారించాలంటున్న బాధితులు

# మైక్రో పడగ..!

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మైక్రో ఫైనాన్స్ మాఫియా ఆగడాలు రోజురోజుకూ మితిమీరి పోతున్నాయి. నిరుపేదల అవసరాలను ఆసరాగా చేసుకొని అడ్డగోలు దోపిడీకి ఎగబడుతున్నారు. అడిగిన వెంటనే రుణాలు ఇస్తూ ఆపై డైలీ, వీక్లీ, మంత్లీ అంటూ బలవంతపు వసూళ్లకు దిగుతున్నారు. ముఖ్యంగా మారుమూల గిరిజన గ్రామాలను టార్గెట్ చేస్తూ మైక్రో ఫైనాన్స్ మాఫియా దందాను సాగిస్తోంది. ఇబ్బందులతో ఏదైనా ఒక నెల వాయిదా చెల్లించకపోతే వడ్డీల మీద వడ్డీలు వేస్తూ అధికంగా వసూలు చేస్తున్నారు. చేసిన కష్టమంతా ఫైనాన్స్, వాయిదాలు వడ్డీలకే సరిపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని పలువురు మహిళలు వాపోతున్నారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వివిధ రకాల మైక్రో ఫైనాన్స్ కంపెనీల ప్రతినిధులు అప్పులు ఇస్తూ వడ్డీలపై వడ్డీలు వేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు.

7లో

4



### భూ సమస్యల పరిష్కారానికే

## భూభారతి చట్టం

■ భూ భారతి ద్వారా పెండింగ్‌లో ఉన్న సాదా బైనమాల క్రమబద్ధీకరణ..

■ నూతన చట్టంతో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుంది..

■ భూభారతిపై అవగాహన ఉండాలి ■ అవగాహన సదస్సులో కలెక్టర్ అభిలాష అభినవ్

ప్రభుత్వం రైతుల భూమికి సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడానికి, భూమికి సంబంధించిన రికార్డులు ఆన్లైన్ ఆఫ్ లైన్ ఉండటం కోసం ఆర్ఓఆర్ చట్టంలో దాదాపు 24 సవరణలు చేసి పారదర్శకంగా భూ భారతి చట్టాన్ని ఏర్పాటు చేసిందని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభివనవ్ అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లాలోని ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు.

### భారత్‌సమ్మిట్‌లో ఎమ్మెల్యే బొజ్జు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌తో తెలంగాణకు మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అహింస, సత్యం, న్యాయం, ప్రజాస్వామ్యం వంటి కాంగ్రెస్ పార్టీ మూల సూత్రాలపై నెహ్రూ అలీనోద్యమానికి స్ఫూర్తిగా తీసుకొని ఈ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.





5



## బాధితులకు సత్వర న్యాయం చేయాలి

■ ఫిర్యాదును స్వీకరించిన వెంటనే సంబంధిత అధికారులు స్పందించాలి

■ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి..

■ పోలీసులు మీకోసం కార్యక్రమాన్ని గ్రామగ్రామాన నిర్వహించాలి..

■ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలి

■ దోపిడీ, దౌర్జన్యాలకు పాల్పడితే చర్యలు

■ నెల వారీ నేర సమీక్షా సమావేశంలో ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..

పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తును వేగవంతం చేసి ప్రజలకు, బాధితులకు సత్వర న్యాయం చేకూర్చేలా చూడాలని ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసులను ఆదేశించారు. శుక్రవారం నెలవారి నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ పాల్గొని అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లలో ఉన్న 16 వర్టికల్స్ పనితీరు సక్రమంగా ఉండాలని, వాటిని ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, ప్రతీ ఒక్క ఫిర్యాదును స్వీకరించిన వెంటనే సమస్య పరి ష్కరించే దిశగా కృషి చేయలన్నారు. పోలీసు మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజలతో సత్సంబంధాలను ఏర్పరుచుకోవాలన్నారు.





## డేంజర్ బెల్స్

■ ఉమ్మడి జిల్లాలో నిప్పుల కుంపటి..

■ రికార్డు స్థాయిలో 45.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

■ జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు - 12లో

### బాసర పండితుడికి అరుదైన అవకాశం

■ కంచి కామకోటి సరవజ్ఞ 71వ పీఠం ఉత్తరాధికారిగా ఎంపికైన ఎస్వీఎస్ఎస్ గణేశ శర్మ..

■ ఈనెల 30న బాధ్యతలు స్వీకరించనున్న శర్మ - 13లో





## భూభారతి చట్టం ద్వారా సులభంగా
# భూ సమస్యలు పరిష్కారం

**సారంగాపూర్ భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**సారంగాపూర్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

భూభారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యలన్నీ పరిష్కారమవుతాయని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సదస్సులో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ చట్టాల నిపుణులు, అనుభవజ్ఞులైన రెవెన్యూ ఉద్యోగులు, న్యాయ నిపుణులు ఎన్నో రాష్ట్రాల భూ చట్టాలను ఆధ్యయనం చేసి, ఎన్నో రోజులు సుదీర్ఘ కసరత్తు చేసిన తర్వాత ఈ పటిష్టమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చారని తెలిపారు. ఈ నూతన భూభారతి చట్టం ద్వారా గ్రామస్థాయిలోని రెవెన్యూ రికార్డుల నిర్వహణ పటిష్టంగా మారుతుందని అన్నారు. ఈ చట్టాన్ని అనుసరించి గ్రామ స్థాయిలో గ్రామ పాలన అధికారులను నియమించడం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ధరణి చట్టం అమలుకు ముందు భూముల క్రయ, విక్రయాలకు సాదా బైనామా పద్ధతి ఉండేదని, ధరణి అమలులోకి వచ్చిన తర్వాత సాదా బైనామా నిలిచిపోయిందని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా సాదా బైనామా ప్రక్రియ తిరిగి అమలులోకి రానున్నందున ఎంతో మంది రైతుల భూ సమస్యలు తీరనున్నట్లు తెలిపారు. పట్టాదార్ పాస్ పుస్తకాలలో రైతుల భూముల హద్దులకు సంబంధించి వివరాలు మ్యాపుల రూపంలో పొందుపరచబడతాయన్నారు. భూకమతాలకు భూదారుకార్డులు రూపొందించడం ద్వారా భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. అనంతరం అంతర్జాతీయ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వైద్యాధికారి రాజేందర్ తదితరులతో కలిసి గోడ ప్రతులను కరపత్రాలను ఆవిష్కరించారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా దోమలు వ్యాపించకుండా ఉండి మలేరియా వ్యాధిని నిర్మూలించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ శ్రీదేవి, మండల ప్రత్యేక అధికారి బాలిక్ అహ్మద్, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రావు, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మీ వెంటే మేమంత

**■ కేసీఆర్ చిత్రపటం ముందు ప్రమాణం చేసిన ముక్రా (కే) గ్రామస్తులు**

**ఇచ్చోడ, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

27న ఓరుగల్లులో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తామంతా మీ వెంటే ఉన్నామని తెలుపుతూ మండలంలోని మండలంలోని ముక్రా (కే)గ్రామానికి చెందిన గ్రామస్తులు కేసీఆర్ చిత్రపటాన్ని ముందు ప్రమాణం చేశారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టిన దేవుడు కేసీఆర్ అని రైతులకు రైతుబంధుతో ఆదుకున్నాడని సంక్షేమ పథకం అందని ఊరు అనేది తెలంగాణలో లేదని పది సంవత్సరాల కాలంలో తెలంగాణను అగ్రస్థానంలో నిలబెట్టిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా పరిపూర్ణంగా పూర్తి చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని దానిని ఎండగట్టడానికి ఈ నెల 27న జరిగే రజతోత్సవ సభకు తామంతా పెద్ద ఎత్తున తరలివెళ్తున్నట్లు వారు తెలిపారు. ప్రతీ ఒక్కరూ సైనికుల్లా కదిలి బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మీనాక్షి, మాజీ ఎంపీటీసీ గాడిగే సుభాష్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

రైతులకు అండగా ఉంటానని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వంతో కొట్లాడుతానని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండలం చించోలి బి, బోరిగాం, మలక్ చించోలి, స్వర్ణ గ్రామాల్లో ఆయన జొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతుల కోసం ఎంతకైనా తెగిస్తానన్నారు. వారికి ఎల్లవేళలా అవసరమైన సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు నరేష్, రాంశంకర్ రెడ్డి, వెంకటేష్, విలాస్, నారాయణ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సాహెబ్ రావ్, గంగారెడ్డి, చెన్న రాజేశ్వర్, కోరిపెల్లి రాజేశ్వర్ రెడ్డి, నారాయణ, ఇప్ప భూమారెడ్డి, పోతన్న, దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# పొచ్చెర జలపాతం వద్ద భారీ వృక్షం అగ్నికి ఆహుతి



**తృటిలో తప్పిన ప్రమాదం**

**బోథ్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలంలోని పొచ్చెర జలపాతం వద్ద గురువారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు భారీ వృక్షానికి మంటలు అంటుకున్నాయి. దీంతో చెట్టు కింది భాగం కాలిపోయి ప్రమాదకర స్థితిలోకి చేరుకుంది. ఈ దృశ్యాన్ని గమనించిన స్థానికులు మాట్లాడుతూ... చెట్టు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడంతో ఏ క్షణానైనా కూలిపోయే అవకాశం ఉందని తెలిపారు. ప్రక్కనే విద్యుత్ తీగలు ఉండటంతో, చెట్టు విద్యుత్ తీగలపై పడితే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగొచ్చని, అలాగే వాహనదారులపై వృక్షం పడితే అనుకోని ప్రమాదాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, చెట్టు కూలిపోక ముందే అధికారులు స్పందించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమాచారం విద్యుత్ శాఖ అధికారులకు తెలియగానే, వారు శుక్రవారం జెసిబి సహాయంతో ఆ చెట్టును తొలగించారు. ప్రమాదం సంభవించక ముందే తక్షణం స్పందించిన విద్యుత్ శాఖ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.




# విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం

**■ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

విద్యార్థుల కోసం వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా సైన్స్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సైన్స్ వేసవి శిబిరం -2025ను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి మధుబాబులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నిత్య జీవితంలో సైన్స్ ఎంతగా ఉపయోగపడుతుందో విద్యార్థులు నిశితంగా గమనించాలని, వాటి వెనుక ఉన్న సూత్రాలను అర్థం చేసుకోవాలని తెలిపారు. చాలా మంది సైన్స్ సూత్రాలను తెలియకుండా వినియోగిస్తున్నారని, సైన్స్‌లోని సూత్రాలను తెలుసుకునేందుకు వేసవి శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పాఠ్య పుస్తకాలలో పాఠ్యాంశాల వారిగా నేర్చుకుంటారని, కానీ ఇక్కడ ఆలోచనలోకి వచ్చే ప్రతి సమస్యను పరిష్కారం తెలుస్తుందని, ప్రతి విద్యార్థి ఆలోచన శక్తిని పెంపొందించుకునేలా ఈ శిబిరం విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత పెరుగుతున్న దృష్ట్యా శిబిరానికి వచ్చే విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఇప్పటి వరకు 186 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వారిలో 120 మందికి అవకాశం కల్పించడం జరిగిందని, విద్యార్థులను ఆలోచింపజేసేలా ప్రయోగాలతో విషయ పరిజ్ఞానాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు చౌదరి శ్రీనివాస్, సత్యనారాయణమూర్తి, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



# సామాజిక సేవా సంఘాల పేరుతో వసూళ్లు




**■ ఒకరి అరెస్టు.. రిమాడ్‌కు తరలింపు**

**■ సామాజిక సంఘాల పేరుతో బెదిరింపులు, వసూళ్లకు పాల్పడితే చర్యలు ■ ఇచ్చోడ సీఐ భీమేష్..**

**ఇచ్చోడ, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

సామాజిక సేవ పేరుతో రౌడీయిజం, వసూళ్లు, దోపిడి, బెదిరింపులకు, తనిఖీలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇచ్చోడ సీఐ భీమేష్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నేరడిగొండ పోలీస్ స్టేషన్‌లో అరెస్ట్ అయిన జాదవ్ గోపాల్ (టైగర్ (గ్రూప్ అధ్యక్షుడు) పై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కొంత మంది సామాజిక సంఘాల నాయకులు దోపిడీలకు యత్నించిన, వసూళ్లకు పాల్పడిన, బెదిరింపులకు పాల్పడిన వారిపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, మితిమీరి ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు ప్రశాంత వాతావరణ కల్పించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు విధులు నిర్వహిస్తారని తెలిపారు. నేరడిగొండ మండలంలో పశువులు తరలిస్తున్న వాహనం ఆపి బెదిరింపులకు పాల్పడిన జాదవ్ గోపాల్‌పై పశువులు తరలిస్తున్న వాహనం యజమాని ఫిర్యాదు మేరకు నేరడిగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందన్నారు. సామాజిక సేవ, సంఘాల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు, వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.



## భూసమస్యల పరిష్కారం కోసం
# భూభారతి ఆర్ఓఆర్ చట్టం

■ భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ కోర్టుల పునరుద్ధరణ ■ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి, తాండూర్, కన్నెపల్లి మండల కేంద్రంలోని కన్నాల రైతు వేదికలో భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రారంభించిందని, ఈ చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలన్నారు. రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిష్కారానికి అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, భూధార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం వంటి అంశాలను పొందు పర్చడం జరిగిందన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎంపిక చేసిన మండలంలో జూన్ 2వ తేదీ వరకు సమస్యల పరిష్కరించి, మిగిలిన మండలాలలోని సమస్యలను గుర్తించి ఆగస్టు 15వ తేదీలోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తామని, సర్వే ప్రక్రియలో సంబంధిత సర్వేయర్లు, ఇతర అధికారుల నియామకంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని, రైతులకు పట్టాభూమి, లావుని పట్టా, ఇతర రకాల భూములకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ ఆదేశాలు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. టైటిల్, పొసెషన్ సంబంధిత సమస్యలు, కోర్టులో కొనసాగుతున్న కేసులను మినహాయించి మిగిలిన వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ చట్టంలలోని అంశాలు, హక్కులపై రైతులకు అవగాహన కార్యక్రమాలతో వివరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, తహసిల్దార్ జోత్స్న, మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్, తాండూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, కన్నెపల్లి తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరీ రామచందర్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, ఏఎం సీ చైర్మన్ చింత స్వామి, వైస్ చైర్మన్ కంకటి శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా బాధ్యతల స్వీకరణ

**మంచిర్యాల, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా వి.పూర్ణచంద్రరావు శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## 27న భూభారతిపై అవగాహన

**ఇచ్చోడ, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
27న మండల కేంద్రంలోని షార్ఫ్ గార్డెన్‌లో భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ప్రతి ఒక్కరూ ఈ చట్టంపై అవగాహన కల్పించుకోవాలని, ధరణిలో సమస్యలు పరిష్కారం కానీ రైతులు దీని ద్వారా సమస్యను పరిష్కరించు కోవచ్చని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## దాడిని నిరసిస్తూ యువకుల రన్

**ఖానాపూర్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని నిరసిస్తూ శుక్రవారం కానాపూర్ మార్నింగ్ వాక్ బృంద సభ్యులు టూ కే రన్ నిర్వహించారు. భారత దేశపు జాతీయ జెండాలను చేతిలో పట్టుకొని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ యువకులు ఖానాపూర్ నుంచి బాదలకుర్తి వరకు రన్ నిర్వహించి ఉగ్రదాడిలో మరణించిన వారికి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో బృందం సభ్యులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం



బన్సపల్లి భూభారతి అవగాహన సదస్సులో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**దిలావర్‌పూర్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
భూభారతి చట్టం అమలుతో ప్రజల భూసమస్యలు తీరుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం దిలావార్‌పూర్ మండలంలోని బన్సపల్లి గ్రామంలోని రైతు వేదికలో భూభారతి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరిచిన భూభారతి చట్టం ప్రజలకు ఎంతగానో మేలు కలుగుతుందన్నారు. గతంలో రైతులకు ఎన్నో రకాల భూ సమస్యలు ఉండడం వల్ల, వారికి ప్రభుత్వాలు అందించే రుణాలు, సబ్సిడీ పథకాలు అందక ఎంతగానో నష్టపోయారని అన్నారు. భూభారతి చట్టం వల్ల ఈ సమస్యలన్నీ తొలగిపోయి, ప్రజలకు అన్ని రకాల రుణాలు అందుతాయి అని తెలిపారు. గత చట్టంలోని అంశాలను సరళతరం చేయడం వల్ల భూముల రిజిస్ట్రేషన్, వారసత్వ పట్టా మార్పిడి, తదితర అంశాలు సులువుగా పరిష్కారం అవుతాయన్నారు. ఇక నుంచి భూసమస్యల పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరగనవసరం లేదు అని తెలిపారు. అధికారులంతా తమకు వచ్చిన భూసమస్యలను చట్టం ప్రకారం విధించిన నిర్దిష్ట గడువులోపల పరిష్కరించాల్సిందే అని అన్నారు. సాదా బైనమా ప్రక్రియ అమలులోకి వస్తుందని తెలిపారు. భూభారతి చట్టం పూర్తిస్థాయిలో అమలులోకి రాగానే భూ సమస్యలు ఉన్న ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుకు హాజరైన పలువురు ప్రజలు తమ భూ సమస్యల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకరగా, కలెక్టర్ వారికి సమాధానాలు ఇచ్చారు. ఈ భూభారతి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, తహసిల్దార్ అజీజ్ అహ్మద్, ఎంపీడీవో అరుణ, మండల ప్రత్యేక అధికారి శంకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆ యువకుడిది ఆరు ముళ్ళ బంధం

■ ఓకే మండపంలో ఇద్దరితో పెళ్లి
■ గతంలోనూ ఓ యువకుడు ఇద్దరు యువతలను ప్రేమించి పెళ్లి చేసుకున్న వైనం..

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
మూడుముళ్ల బంధంతో పెళ్లి తంతు జరగాల్సి ఉండగా ఒక యువకుడు ఆరు ముళ్ళు వేశాడు. జిల్లాలోని జైనూరు మండలం అడ్డెసార గ్రామానికి చెందిన ఆత్రం ఛత్రు షాన్ ఇద్దరి యువతులతో ప్రేమాయణం కొనసాగించాడు. ట్రయాంగిల్ ప్రేమ వ్యవహారం సదరు యువతులకు తెలవడంతో ఇద్దరు యువతులు ఆ యువకుడినే పెళ్లి చేసుకునేందుకు పట్టు పట్టారు. ఈ విషయం ఇంటి పెద్దలకు తెలవడంతో చేసేది ఏమీ లేక కుటుంబ సభ్యులను ఒప్పించి ఆ ముగ్గురు ఒకటయ్యారు. వివాహ ఆహ్వాన పత్రికలోనూ వరుడుతోపాటు ఇద్దరి యువతుల ఫొటోలను ముద్రించి బంధుమిత్రులను ఆహ్వానించారు. బంధువుల సమక్షంలో అంగరంగ వైభవంగా సాంప్రదాయ పద్ధతిలో జంగుబాయి, సోన్ దేవిలను ఛత్రుషాన్



వివాహం చేసుకున్నాడు. వివాహ తంతు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్‌గా మారింది. మార్చి 28న లింగాపూర్ మండలం గుమ్నూర్ గ్రామంలో గిరిజన యువకుడుసూర్యదేవ్ సిర్పూర్ మండలానికి చెందిన ఆత్రం జల్కర్ దేవి, లాల్ దేవితో ప్రేమ వ్యవహారం సాగించారు. ఇద్దరి యువతులకు విషయం తెలియడంతో ఇరువురికి నచ్చజెప్పి కుటుంబ పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నాడు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగవకాశాలు

**మంచిర్యాల, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
జిల్లా ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మినీ జాబ్మేళా ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగవకాశం కల్పించడం జరిగిందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబేళాలో 80 ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించి 87 మంది హాజరయ్యారని, 25 మంది అభ్యర్థులు శ్రీవిజయ బయో ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెన కంపెనీ పోస్టులకు ప్రాథమికంగా ఎంపిక కాగా 18 మంది అభ్యర్థులు నియామకం అయ్యారని తెలిపారు. ఈ మినీ జాబ్మేళా కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్, వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్రావు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రై.లి., శ్రీవిజయ బయో ఫెర్టిలైజ్స్ ప్రై.లి., మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థల ప్రతినిధులు రాజు, వీరస్వామి, బాలకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం అమలుతో మండల స్థాయిలోనే భూ సమస్యల పరిష్కారం

## లక్ష్మణచందా భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



లక్ష్మణచందా, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)
భూభారతి చట్టం అమలు ద్వారా ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలన్నీ మండల స్థాయిలోని పరిష్కారానికి వీలుంటుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం లక్ష్మణచందా మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి చట్టం అమలు ద్వారా ప్రజల భూ సమస్యలన్నీ సులభంగా వేగంగా పరిష్కరించేందుకు వీలు పడుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, తదితర అంశాల పరిష్కారానికి దరఖాస్తులు చేసుకున్న వాటికి నిర్ణిత గడువు ఉంటుందని, ఆ గడువు లోపలే అధికారులు వీటన్నింటిని పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపారు. ఎక్కువ శాతం భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సమస్యలు మండలంలోని తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కరించబడతాయన్నారు. క్రయవిక్రయాల ద్వారా పట్టా మార్పిడి, వారసత్వ పట్టా మార్పిడి వంటి అనేక పనులు సులభతరంగా చేసుకోవచ్చన్నారు. ఈ నూతన భూభారతి చట్టాన్ని అనుసరించి ప్రజలకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందన్నారు. సాదాబైనామా ప్రక్రియ తిరిగి వినియోగంలోకి తీసుకురావడం వల్ల ఎంతో మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సరళతరం చేయడం వల్ల అధికారుల చుట్టూ మాటిమాటికి తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల భూ సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ భూభారతి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దార్ జానకి, ఎంపీడీవో రాధా రాథోడ్, మండల ప్రత్యేక అధికారి మోహన్ సింగ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, డిసిసిబి వైస్ చైర్మన్ రఘునందన్, మండల వ్యవసాయ అధికారి వసంతరావు, ఇతర అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## 27న జిల్లా సదస్సును
# జయప్రదం చేయండి

దండేపల్లి, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)
ఈ నెల 27న ఇప్పు కార్యాలయంలో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం భూమేష్ అధ్యక్షతన జరిగిన సిఐటీయు మండల కన్వినింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మే 20న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. సదస్సుకు సీఐటీయూ అఖిల భారత నాయకులు సాయి బాబా, రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కోశాధికారి రాములు హాజరవుతారన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన



మంచిర్యాల, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)
పహల్గాంలో తీవ్రవాదుల చర్యలను ఖండిస్తూ శుక్రవారం నస్పూర్ ట్రస్మా ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పట్టణంలోని లిటిల్ రోజ్‌ పాఠశాలలో మండలంలోని కరస్పాండెంట్లు అత్యవసర సమావేశం నిర్వహించి నిరసన తెలిపారు. ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెత్తుల రాజేంద్ర పాణి మాట్లాడుతూ పర్యాటకులపై దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేగొండ్ల ఉపేందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు బత్తిని దేవన్న, గౌరవ సలహాదారులు శ్రీనివాస్, సెక్రటరి సత్యనారాయణ, ట్రెజరర్ రాజ్ కుమార్, ప్రమోద్, రమణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల నిరసన



నిర్మల్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)
జమ్మూ కాశ్మీర్ పర్యాటక ప్రాంతాల్లో అమాయక ప్రజలపై ఉగ్రదాడిని నిర్వహించిన ఉగ్రవాదులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని నిర్మల్ న్యాయవాదుల సంఘం డిమాండ్ చేశారు. శుక్రవారం ఉగ్ర దాడిని నిరసిస్తూ కోర్టు ఆవరణ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిరోధాలు చేశారు. ఉగ్రదాడిలో మరణించిన కుటుం బాలకు శాంతి కలిగించాలని కోరుతూ మౌనం పాటించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

నార్నూర్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)
కాశ్మీర్ లో ముష్కర దాడికి పాల్పడిన ఉగ్రవాదులను ఉరితీస్తేనే భారత అమరవీరులకు ఆత్మశాంతి కలుగుతుందని కాంగ్రెస్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణ వ్యాఖ్యానించారు. శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదులను అంతం చేసే వరకు ఊరుకునేది లేదన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి



నిర్మల్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)
తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలు ఉద్యోగుల పట్ల ఎనలేని గౌరవం ఉందని వారి సమస్యల పరిష్కారానికి తప్పకుండా సీఎం రేవంత్ రెడ్డి పరిష్కారం చూస్తారని డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీఎన్జీవో కార్యాలయంలో ఉద్యోగ సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి హాజరైన ఆయనకు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగ సంఘాల నేతలు వినతి పత్రాన్ని అందించారు. ప్రభుత్వం దృష్టికి 55 డిమాండ్లను పెట్టడం జరిగిందని ఉద్యోగ సంఘం నేతలు శ్రీహరి రావుకు విన్నవించారు. జేపీసీ నాయకులు లింగన్న నరేంద్రబాబు రమణారావు భూమన్న యాదవ్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పెంట అశోక్ దాసరి శంకర్ వై అశోక్ కూడాల రవి కుమార్, రమేష్ ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ఉగ్రదాడికి న్యాయవాదుల నిరసన

ముథోల్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)
జమ్మూకాశ్మీర్ పర్యాటక ప్రాంతాల్లో అమాయక ప్రజలపై ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని భైంసా కోర్టు బార్ అధ్యక్షుడు సి శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉగ్రదాడిని నిరసిస్తూ కోర్టు ఆవరణ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి పట్టణంలో ప్రధాన రహదారిపై ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఇలాంటి దుస్సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఉగ్రదాడిలో మరణించిన కుటుంబాలకు శాంతి కలిగించాలని కోరుతూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.







## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల
# గుర్తింపు వేగవంతం చేయాలి
### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)
ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల గుర్తింపు ప్రక్రియపై సంబంధిత అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు పూర్తిచేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల గుర్తింపు వివరాలను మండలాల వారిగా ఎంపీడీవోలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారిగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో లబ్దిదారుల జాబితాలో అర్హులను గుర్తించాలన్నారు. నియోజకవర్గాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల గుర్తింపు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డివోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, ఎంపీడీవోలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మే 20న దేశ వ్యాప్తం సమ్మె

దండేపల్లి, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)
మే 20న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సదస్సుకు సీఐటీయూ అఖిల భారత నాయకులు సాయి బాబా, రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కోశాధికారి హాజరవుతారన్నారు.

# 'అమ్మ ఆదర్శ' పనులు త్వరగా పూర్తిచేయాలి



ఇచ్చోడ, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)
రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో లక్ష్మణ్ ఆదేశించారు. మండల కేంద్రంలోని మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభించేలోగ పాఠశాలల్లో మంచి నీటి సరఫరా, మరుగుదొడ్ల మరమ్మతు పనులు. విద్యుత్ సదుపాయం, మైనర్ రిపేరు వంటి పనులన్ని పూర్తి చేసిన వెంటనే పాఠశాలకు రంగులు చేయాలన్నారు. ఈ పనులు పూర్తి చేయాల్సిన భాధ్యత అధికారులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులదేనన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులను ఏరోజుకారోజు ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షిస్తూ పనుల్లో నాణ్యత, వేగం పెంచాలన్నారు. పనుల్లో నాణత్యా ప్రమాణాలు పాటించాలన్నారు. పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సంబంధిత అధికారులు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన ఈ సందర్భంగా వారికి సూచించారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జోషి, వీడీ రామేశ్వర్ ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించండి

మంచిర్యాల, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)
క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రామకృష్ణాపూర్ పట్టణానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ శుక్రవారం పట్టణ కాంగ్రెస్ నాయకులు మంచిర్యాల డిపో అడిషనల్ క్లర్క్, మేనేజర్లకు వినతి పత్రం అందజేశారు. బస్సు సౌకర్యం లేక ఉద్యోగులు, వ్యాపారస్తులు, విద్యార్థులతో పాటు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులకు వివరించారు. క్యాతనపల్లి రైల్వే గేటుపై నిర్మించిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై వాహనాల రాకపోకలు జరుగుతున్నట్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మంచిర్యాల నుంచి క్యాతనపల్లి, బిజోన్ వయా రామాలయం, ఆర్కే వన్ మీదుగా బస్సులను రోజుకు రెండు సార్లు నడపాలని కోరారు. దీనికి స్పందించిన ఆర్టీసీ అధికారులు వారం రోజుల్లో ప్రజలకు బస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా బస్సు సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, పిన్నింటి రఘునాథ్ రెడ్డి, గొప్ప రాజం తదితరులున్నారు.





## ఫిర్యాదును స్వీకరించిన వెంటనే
# బాధితులకు సత్వర న్యాయం చేయాలి

- ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి
- పోలీసులు మీకోసం గ్రామగ్రామాన నిర్వహించాలి
- దోపిడీ, దౌర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలు..
- నెల వారీ నేర సమీక్షా సమావేశంలో ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..

**ఆదిలాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తును వేగవంతం చేసి ప్రజలకు, బాధితులకు సత్వర న్యాయం చేకూర్చేలా చూడాలని ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన నెల వారి నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ పాల్గొని అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లలో ఉన్న 16 వర్టికల్స్ పనితీరు సక్రమంగా ఉండాలని, వాటిని ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, ప్రతి ఒక్క ఫిర్యాదును స్వీకరించిన వెంటనే సమస్య పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. పోలీసు మీకోసం కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన నిర్వహిస్తూ ప్రజలతో మంచి సత్సంబంధాలను ఏర్పరుచుకోవాలని, సమాచార వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోవాలని అన్నారు. జిల్లాలో పనిచేసే ప్రతి ఒక్క ఆఫీసర్ నీతి, నిజాయితీతో విధులను నిర్వర్తించాలని, ఎలాంటి ఆసాంఘిక కార్యకలా పాలకు తావులేకుండా విధినిర్వహణలో తనదైన పనితనాన్ని చూపించాలన్నారు. కేసుల నమోదులో నేరస్తులను వీలైనంత త్వరగా అరెస్టు చేసి, రిమాండ్కు పంపాలని సూచించారు. సామాజిక సేవ పేరుతో ఎవరైనా దోపిడీలకు దౌర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచే శారు. పట్టణాలలో బీట్ సిస్టం మరింత పటిష్టంగా నిర్వహిస్తూ, ఎలాంటి దొంగతనాలు జరగకుండా గస్తీ నిర్వ హించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో గ్రామాలకు కేటాయించిన విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అసాంఘిక కార్యక లాపాలు జరగకుండా చూడాలనీ, బ్లూ కోర్ట్, డైల్ 100, కోర్టు డ్యూటీ ఆఫీసర్ విధులను ప్రతిరోజు ప్రతివారం పర్యవే క్షిస్తూ క్రమబద్ధీకరించాలన్నారు. ఇందులో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, హసీబుల్లా, సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ఫింగర్ ప్రింట్, కమ్యూనికేషన్, రిజర్వేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## గంజాయికి యువత
# దూరంగా ఉండాలి

- మంచిర్యాల డీసీపీ భాస్కర్
- తాండూర్‌లో డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలు

**తాండూర్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
గంజాయి మత్తులో యువత చిత్తవుతుందని, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం తాండూర్‌లోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం ఆవరణలోని మైదానంలో తాండూర్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బెల్లంపల్లి డివిజన్ కబడ్డీ పోటీలను డీసీపీ ప్రారంభించి మాట్లాడారు. యువతలో మార్పు తీసుకురావడం కోసం పోలీసుల ఆధ్వర్యంలో ఇలాంటి పోటీలు నిర్వహించడం అభి నందనీయమన్నారు. గంజాయి, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, క్రీడలపై మక్కువ పెంచుకుని రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. గంజాయి వదిలేద్దాం కబడ్డీ ఆడేద్దాం అనే నినాదంతో యువతలో మార్పు తీసుకురావడం కోసం పోటీలు నిర్వహించిన సీఐ కుమారస్వామిని, సిబ్బం దిని అభినందించారు. ఈ పోటీలు మంచిర్యాల కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి రాంచందర్ పర్య వేక్షణలో జరుగుతుండగా బెల్లంపల్లి డివిజన్ నుంచి 20 జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో తాండూర్ నివాసి అయిన ఎలుక రామ్‌చందర్ మొదటి బహుమతి రూ. 40 వేలు, ద్వితీయ బహుమతి సిరంగి శంకర్ రూ. 30 వేలు, మూడవ బహుమతి రూ. 20 వేలు, నాలుగో బహుమతి దుద్దిళ్ల వేణుగోపాల్ రామ్మోహన్‌ల జ్ఞాపకార్థం తండ్రి దుద్దిళ్ల నారాయణరావు రూ. 10 వేలు ఇవ్వనున్నట్లు సీఐ తెలిపారు. అనంతరం డీసీపీ క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో ఏసీపీ రవికుమార్, తాండూర్ సీఐ కుమారస్వామి, మందమర్రి సీఐ శశిదర్‌రెడ్డి, బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్, బెల్లంపల్లి వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ దేవయ్య, భీమిని, మాదారం ఎస్ఐలు విజయ్‌కుమార్, సౌజన్య, తాండూర్ రాజమౌళి పాల్గొన్నారు.

# పరిమితికి మించి ప్రజలను తరలిస్తున్న వాహనాల సీజ్





సరుకులు తరలించే వాహనాల్లో ప్రజల ప్రయాణం

**ఆదిలాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
సరుకులను తరలించే వాహనాల్లో ప్రజలను తరలిస్తున్న వాహనాలపై ఆర్టీఏ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో సరకులు తరలించే వాహనాలలో ప్రజలని పరిమితికి మించి తీసుకువెళ్తున్న 6 వాహనాలను సీజ్ చేసినట్లు ఆర్టీఏ అధికారి రవీందర్ కుమార్ తెలిపారు. వాహనాలలో ప్రయాణిస్తున్న ప్రజలకు ప్రమాదాలపై అవగాహన కల్పించడం జరిగింది. వాహన యజమానులు సరకు రవా ణా వాహనాలలో ప్రజలను తరలించినట్టయితే చట్ట రీత్యా చర్యలు తీసుకొంటమన్నారు. ప్రజలు సైతం సురక్షితమైన రవాణాను ఎంచుకోవాలని కోరారు. ఇలంటూ వాహనాల్లో ప్రయాణం చేయమని వాహన యజమానులకు డ్రైవర్లు ప్రజల చెప్పాలని కోరారు. ప్రజా రవాణా వాహనాలలో సైతం పరిమితికి మించి ప్రయాణించరాదని సూచించారు. ఒకవేళ తనిఖీ అధికారులు అలాంటి వాహనాలను ఆపి సీజ్ చేసేటప్పుడు దానిలో ప్రయనిస్తున్న ప్రజలు అధికారులను అడ్డుకోవద్దన్నారు.



# అధికార యంత్రాంగం కృషితోనే అవార్డు



**ఆదిలాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అవార్డు జిల్లాలో అధికారయంత్రాంగం కృషితోనే సాధించామని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లా కలెక్టర్ అవార్డు అందుకున్న సందర్భంగా శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారులు, ఆయా మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది కలెక్టర్‌ని కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం, మేమంటూ అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల జిల్లా అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమంలో భాగంగా నార్నూర్ బ్లాక్ అస్పరేషనల్ ప్రోగ్రాం 2024 కు గాను జిల్లా కలెక్టర్ ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఢిల్లీలో ప్రధాన మంత్రి చేతుల మీదుగా ఈనెల 21న అవార్డు అందుకు న్నారు. జిల్లా కలెక్టర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కలెక్టరేట్ ఏవో ఈస్టర్ వర్ణ, తహసిల్దార్ రాజేశ్వర్, ఆదిలాబాద్ రూరల్ తాహసిల్దార్ గోవింద్, తాహసిల్దార్ శ్రీనివాస్, తాసిల్దార్ రాజేశ్వరి, భీంపూర్ తాహసిల్దార్ నలందప్రియ, మావల తాహసిల్దార్ వేణు, ఇతర రెవెన్యూ ఉద్యోగులు సిబ్బంది ఉన్నారు.

## ఉగ్రదాడికి వ్యతిరేకంగా నిరసన

**ముథోల్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి జరిపి అమాయక ప్రజల ప్రాణాలను బలి తీసుకోవడం నిరసిస్తూ శుక్రవారం కుబీర్ మండల కేంద్రంలో మైనార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేసిన వారు ఈ దాడిని మైనార్టీ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారని దేశంలో ఐక్యతకు దెబ్బతీసే విధంగా ఉగ్రవాదులు ఎన్ని దాడులు జరిపిన మైనార్టీలు భారత సమైక్యత కోసం కృషి చేస్తామని తెలిపారు. మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.



# రైతులకు అవగాహన కల్పించేందుకే సదస్సులు

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందు పరిచిన అంశాలు, హక్కులపై రైతులకు అవగాహన కల్పించేందుకే సదస్సులు నిర్వహించ డం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని పెంచికల్‌పేట, కౌటాల మండలలో భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలపై రైతులకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యు లు దండే విఠల్, జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, మార్కెట్ కమిటీ చైర్మన్ సుద్దాల దేవయ్యలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ ఓఆర్ చట్టంలోని అంశాల ద్వారా రైతు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఈ చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అంబేద్కర్ జయంతి రోజున ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రారంభించింది అని, ఈ చట్టంలో ముఖ్యంగా అప్పీలు వ్యవస్థ చాలా కీలకమని తెలిపారు. తహసిల్దార్ జారీ చేసిన ఉత్తర్వులపై రైతుకు న్యాయం జరగకపోతే రాజస్వ మండల అధికారి / సబ్ కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, అక్కడ న్యాయం జరగకపోతే కలెక్టర్ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. భూమి కొనుగోలు, పాలు పంపకం, వారసత్వ భూమి మార్పిడిలో సర్వేయర్ రూపొందించిన కమతం నక్షను జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. వారసత్వ భూముల విరాసత్య సమయంలో సంబంధిత కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ వ్యవస్థ ఉందని, గత ధరణి చట్టంలో ఈ అవకాశాలు లేకపోవడం వల్ల అనేక వివాదాలు తలెత్తాయన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ధరణి పోర్టల్ వల్ల ఏ ఒక్క సమస్య పరిష్కారం కాకపోగా వివాదాలు, గొడవలు పెరిగిపోయాయని, భూ భారతి చట్టం ద్వారా ఎలాంటి వివాదాలు లేని భూ పంపకాలు, పట్టా మార్పిడులు జరుగుతాయని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలో సంవత్సరాలకు కొనుగోలు చేసి 2020 సంవత్సరంలో సాదా బైనమా కింద దరఖాస్తు చేసుకున్న వారందరికీ సాదా బైనమా క్రింద అర్హులైన వారందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. పార్ట్–బి క్రింద నమోదైన భూములు ధరణి పోర్టల్ లో కనపడలేదని, భూభారతి చట్టంలో ఈ భూములు పరిష్కరించబడతాయని తెలిపారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాల ద్వారా ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని, ప్రతి రైతు చట్టంలో పొందుపరిచిన అంశాలను తెలుసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ భూ భారతి చట్టంలోని అంశాలను తెలుగుతోపాటు రైతుల అభ్యర్థన మేరకు మరాఠీ భాషలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుష్పలత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పన్నుల వసూలు వేగవంతం చేయాలి

■ నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్




**నిర్మల్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

పన్నుల వసూలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి మున్సిపల్ అధికారులతో పన్నుల వసూలు, ఎల్ఆర్ఎస్, వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ, వేసవి క్యాంపుల నిర్వహణ, తదితర అంశాలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మున్సిపాలిటీలలో అన్ని రకాల పన్నుల వసూలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పన్నుల వసూలు, రావాల్సిన బకాయిల వివరాలను మునిసిపాలిటీల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమయానికి పన్నులు చెల్లించని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేయనున్న వేసవి శిబిరాన్ని పకడ్బందీగా నిర్వహించేలా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. ఈనెలాఖరుతో ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25 శాతం రాయితీ ముగుస్తుందని, ఆమోదం పొందిన దరఖాస్తుదారులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రం కోసం రోడ్డెక్కిన రైతులు



**లక్ష్మణచందా, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

మండలంలోని పొట్టపల్లి గ్రామ రైతులు తమ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఆందోళనకు దిగారు. మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, గ్రామంలో కోతలు పూర్తి చేసి ధాన్యాన్ని రోడ్డుపై ఆరబెట్టామని, కొందరు రైతుల వరి ధాన్యం ఇప్పటికే ఆరిపోయినప్పటికీ, ప్రభుత్వం గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పొట్టపల్లి గ్రామంలో ఎఫ్ఎస్ఎసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసేవారని రైతులు తెలిపారు. అయితే, రెండేళ్లుగా ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతి రాకపోవడంతో ఎఫ్ఎస్సీఎస్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం లేదన్నారు. దీంతో వానాకాలం, యాసంగి పంటలు చేతికి వచ్చిన సమయంలో కొనుగోలు కేంద్రం కోసం రైతులు నిరీక్షించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పక్క గ్రామాల కొనుగోలు కేంద్రాల వారిని బతిమాలి, సబ్సెంటర్ ఏర్పాటు చేయించి ధాన్యాన్ని అమ్ముకుంటున్నామని, గత రెండేళ్లుగా ఈ తంతు కొనసాగుతోందని రైతులు పేర్కొన్నారు. తమ గ్రామానికి పీఏసీఎస్, ఐకేపీ లేదా ఇతర కొనుగోలు కేంద్రం మంజూరు చేసి రైతుల ఇబ్బందులను తొలగించాలని కోరారు.

**తహసీల్దార్ హామీతో ఆందోళన విరమణ...**

తహసీల్దార్ కొనుగోలు కేంద్రం ఏర్పాటుపై హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని రైతులు పట్టుబట్టారు. దీంతో మండల కేంద్రం నుంచి నిర్మలు, నిర్మల్ నుంచి మండల కేంద్రానికి వెళ్లే వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎస్సై మాలిక్ రెహమాన్ సంఘటనా స్థలానికి చేరుకొని రైతులతో చర్చించారు. రైతులు హామీ కోరడంతో ఎస్సై తహసీల్దార్ జానకితో ఫోన్లో మాట్లాడారు. రైతులతో సంభాషించేలా చేశారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని తహసీల్దార్ హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.



# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

**ఇచ్చోడ, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలనతో విసుగు చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా జిల్లాలోని తాంసి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో సుమారు 250 కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం చేపట్టి అప్పులు చేస్తుంది కానీ అభివృద్ధి చేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారని కొనియాడారు. అనిల్ జాదవ్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సాంప్రదాయాలను కాపాడుకోవాలి



**సిర్పూర్ (యు), ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

తరతరాలుగా వస్తున్న ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ నర్సింగరావు అన్నారు. శుక్రవారం నువ్వు శుభకార్యంలో పాల్గొన్న ఆయన ప్రజలతో మాట్లాడారు. ఆదివాసి సమాజంలో నిర్వహించబడుతున్న ప్రతి శుభకార్యం సాంప్రదాయం ప్రకారమే జరగాలన్నారు. పెండ్లిళ్లు, శుభకార్యాల సమయంలో వివిధ రకాల బహుమతులు ఇచ్చే బదులు ధర్మ గురువు పండర్ కుప్పర్ లింగో, పెర్స పెన్ చిత్రపటాలను బహూకరించడం ఎంతో మంచిదని తెలిపారు. దీని వల్ల వారి గురించి చర్చ జరుగుతుందని, ప్రతి ఒక్కరికి తెలుసుకునే వస్తుందన్నారు. ఆదివాసి సంప్రదాయాలకు పునాతన కాలం నుంచి ఎంతో ప్రత్యేక విలువలు ఉన్నాయని వెల్లడించారు. వాటిని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ నాయకులు ఆత్రం చౌక్కా రావు, రమేష్, జ్యోతి రాం పాల్గొన్నారు.

# సివిల్స్ ర్యాంకర్‌కు స్వాగతం

**ఉట్నూర్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ మండల కేంద్రానికి చెందిన జాదవ్ సాయి చైతన్య యూపీఎస్సీలో 68వ ర్యాంకుతో సివిల్స్ సాధించిన విషయం తెలిసిందే. దీంతో ఫలితాల అనంతరం మొదటిసారి ఉట్నూర్‌కు రావడంతో సాయి చైతన్య కు స్థానిక ప్రజలు అంబేడ్కర్ చౌక్ వద్ద ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి బ్యాండ్ మేళాల మధ్య ఊరేగింపుగా సేవాదాస్ నగర్‌లోని ఆయన నివాసం వరకు తీసుకువెళ్లారు. సన్మానించి, అభినందనలు తెలిపారు.





# ఉగ్రదాడికి పాల్పడ్డ వారిని పట్టుకొని శిక్షిస్తాం : ఎమ్మెల్యే ఏలేటి

**నిర్మల్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో పర్యాటక ప్రాంతంలో పర్యాటకులతో పాటు సామాన్య ప్రజలను దాడి చేసి హత్య చేసిన ఉగ్రవాదులను పట్టుకొని కఠినంగా శిక్షించేలా మోడీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని నిర్మల్ బిజెపి ఎమ్మెల్యే పీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాశ్మీర్ దాడిని నిరసిస్తూ అమరులైన కుటుంబాలకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు మరణించిన వారికి శాంతి చేకూర్చాలని నినాదాలు చేశారు. భారతదేశంలో ఉగ్రవాద దానికి తావు లేదని అనేకసార్లు భారత ప్రభుత్వం ఉగ్రవాదాడులపై కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లంబడిపల్లిలో కార్డెన్ సెర్చ్

**చెన్నూర్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

చెన్నూరు సిఐ దేవేందర్ ఆధ్వర్యంలో మండలంలోని లంబడిపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. తనిఖీల్లో బెల్లం పానకం ధ్వంసం చేసి, గుడుంబా, బెల్లం స్వాధీనం చేసుకొన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని 50 బైకులు సీజ్ చేశారు. అనంతరం సిఐ దేవేందర్ మాట్లాడుతూ యువత ఆన్లైన్ మోసాలకు, ఆన్లైన్ గేమ్స్, మత్తు పదర్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు సుబ్బారావు, వెంకటేశ్వర రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మైక్రో పడగ!




- పల్లెల్లో మళ్లీ మైక్రో ఫైనాన్స్ దందా
- గిరిజన గ్రామాలను టార్గెట్ చేస్తూ మైక్రో ఫైనాన్స్ మాఫియా దందా
- డైలీ, వీక్లీ, మంత్లీ అంటూ వడ్డీ వసూళ్లు..
- గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో దందా
- అధిక వడ్డీలతో ప్రజల నడ్డి విరుస్తున్న వైనం
- తీసుకున్న నగదుకు హామీగా భూముల రిజిస్ట్రేషన్లు
- చెల్లించడం ఆలస్యమైతే అసలుకు రెట్టింపు ఇవ్వాలని వడ్డీ వ్యాపారుల బెదిరింపులు
- లేదంటే తిరిగి రిజిస్ట్రేషన్లు చేసేదిలేదంటూ హెచ్చరికలు
- రోడ్డున పడుతున్న మధ్యతరగతి కుటుంబాలు
- చేసిన కష్టమంతా ఫైనాన్స్, వాయిదాలు వడ్డీలకే సరిపోతుందని మహిళల ఆవేదన
- మైక్రో ఫైనాన్స్ దందాపై పోలీసులు దృష్టి సారించాలంటున్న బాధితులు

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మండలాలు, గ్రామాల్లో పేదలను టార్గెట్ చేస్తూ మైక్రో ఫైనాన్స్ దందా కొనసాగుతుంది. సామాన్యుడి నడ్డి విరుస్తున్న మైక్రో ఫైనాన్స్ దందాకు అడ్డుకట్ట వేయకుండా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వడ్డీ వ్యాపారుల ఉచ్చులో చిక్కుకొని ఎన్నో నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. కొన్ని సందర్భాల్లో వాయిదాలు చెల్లించలేని వారిపై దాడులకు సైతం వెనకాడడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎలాంటి అనుమతులు లేకుండానే కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నా జిల్లా అధికార యంత్రాంగం చోద్యం చూస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లా కేంద్రంతో పాటు పలు మండల కేంద్రాల్లో చిన్న రూములను అద్దెకు తీసుకొని జిల్లా వ్యాప్తంగాతమ దందాను విస్తరింప చేసుకుంటున్నారు.

## అడ్డగోలుగా దోపిడీ..

అమాయక నిరుపేదలు, గిరిజనుల అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న ఫైనాన్స్ సిబ్బంది వాయిదాల పద్ధతిలో అప్పులు చెల్లించాలంటూ అధిక వడ్డీలను వసూలు చేస్తున్నారు. ఎక్కువగా దినసరి కూలీలు, నిరక్షరాస్యులే కావడంతో సిబ్బంది చెప్పిందే లెక్కగా మారుతుంది. రుణాలు ఇచ్చే సమయంలో ఇన్సూరెన్స్ డాక్యుమెంట్, చార్జీల పేరిట అదనపు చార్జీలు విధిస్తున్నారు. పట్టణాలు గ్రామాలు అనే తేడా లేకుండా వడ్డీ వ్యాపారం కొనసాగిస్తున్నారు. నూటికి రూ. ఐదు నుంచి రూ.10 శాతం వరకు వడ్డీతో అప్పులు ఇస్తూ బలవంతపు వసూళ్లకు ఎగబడుతున్నారు. అత్యవసర సమయంలోనైతే 20శాతం వరకు వడ్డీలు ఇస్తున్నట్లు సమాచారం. గ్రామాల్లో కొంతమంది మహిళలను గ్రూపులుగా ఏర్పాటు చేసి రుణాలను మంజూరు చేస్తు న్నారు. ఒక్కో గ్రూపుకు రూ.2000 నుంచి రూ.5000 వరకు అదనంగా దండుకుంటున్నారు. ఏజెంట్లు చెప్పే మాయ మాటలకు అమాయక ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏదైనా ఒక నెల వాయిదా చెల్లించకపోతే వడ్డీల మీద వడ్డీలు వేస్తూ అదికంగా వసూలు చేస్తున్నారు. ఇంట్లో ఎవరైనా అనారోగ్య బారిన పడి చనిపోయిన ఇంటి ముందు శవం ఉన్న వడ్డీ మాత్రం చెల్లించలేదంటూ బెది రింపులకు దిగుతున్నారు. కొన్ని సందర్భాల్లో వాయిదాలు చెల్లించలేని పరిస్థితుల్లో ఒత్తిల్లు పెరిగిపోతున్నాయి. అసలే గ్రామాల్లో నీతి నిజాయితీ పరువు ప్రతిష్ఠలకుపోతున్న అమాయక ప్రజలు ఆర్థిక ఇబ్బబందుల తో ఉసురు తీసుకుంటున్న పరిస్థితులు ఎదురవుతున్నాయి.

## కట్టడి చర్యలు కరువు...

మారుమూల గిరిజన గ్రామాల్లో విచ్చలవిడిగా సాగుతున్న మైక్రో ఫైనాన్స్‌లపై నిఘా కరువు అవుతుందన్న ఫిర్యాదులు వస్తున్నాయి. గ్రామాల్లో తరచుగా ఫైనాన్స్ సిబ్బందికి అమాయక ప్రజల మధ్య ఘర్షణలు జరుగుతున్నా బయటకు రాకుండా జాగ్రత్త పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో బాధితులు పోలీసులను ఆశ్రయి స్తున్న అప్పు తీర్చాలంటూ ఉచిత సలహాలను ఇస్తున్నట్లు సమాచారం. ఎలాంటి పెట్టుబడి ఖర్చు లేకుండా తేలికగానే వస్తున్న అప్పులకు అలవాటు పడిన కొందరు మైక్రో ఫైనాన్స్ మాఫియా మాయలో పడి వారం వారం కడుతున్నాం. కొద్దిరోజుల క్రితం ఫైనాన్స్ వారు మా ఊరికి వచ్చారు. అతి తక్కువ వడ్డీకే లోన్ ఇస్తున్నామని చెప్పారు. మా కాలనీ వాళ్లం ఐదుగురు గ్రూపుగా చేరి డబ్బులు తీసుకున్నాం. వారం వారం తిరిగి డబ్బులు కడుతున్నాం. ఒక్క రోజు ఆలస్యమైతే కట్టేదాకా ఊరుకోరు. తీసుకున్న డబ్బులు ఏమో కానీ వారం వారం కట్టలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నాము. సంపాదించిన డబ్బులు మొత్తం లోన్ కట్టడానికి అయిపోతున్నాయి. ఫైనాన్స్ వల్ల ఇల్లు కూడా గడవడం లేదని ఆవేదన వ్యక్తం వేస్తున్నారు.

## మితిమీరుతున్న సిబ్బంది ఆగడాలు...

అధిక వడ్డీలతో ప్రజల నడ్డి విరుస్తున్న వైనం తేలికగా తీసుకుంటున్న జిల్లా అధికార యంత్రాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని అమాయక ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. డైలీ, వీక్లీ, మంత్లీ పేరిట అప్పులు ఇస్తూ వాయిదాలు పద్ధతిలో వసూలు చేస్తున్నారు. తెల్లవారుజామున సాయంత్రం వేళల్లో ఇంటికి వచ్చి వడ్డీ అసలుతో సహా వాయిదాలను చెల్లించాలని ముక్కుపిండి మరి వసూలు చేస్తున్నారు. ఇదంతా బహిరంగంగానే జరుగుతున్న అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వడ్డీ వ్యాపారుల ఆగడాలను తట్టుకోలేక చిరు వ్యాపారాలు అమాయక కూలీలు, గిరిజనలు నిత్యం భయాందోళనకు గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఇంట్లోకి చొరబడి వాయిదాలు చెల్లించాలంటూ బలవంతానికి దిగుతున్న అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. మైక్రో ఫైనాన్స్ రుణాలపై ఏమాత్రం అవగాహన లేని అమాయక నిరుపేదలు అప్పు చెల్లించేందుకు మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. చేసిన కష్టమంతా ఫైనాన్స్, వాయిదాలు వడ్డీలకే సరిపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని పలువురు మహి ళలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఈ మైక్రో ఫైనాన్స్ పై దృష్టి సారించి మైక్రో ఫైనాన్స్ బారిన పడిన ప్రజలకు భరోసా ఇచ్చి న్యాయం చేయాలని, మైక్రో ఫైనాన్స్‌ని కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గతంలో తమ వద్ద ఖాళీ ప్రామిసరీ నోట్లు, చెక్కులు పెటుట్టకుని వడ్డీ దందా చేసుకునే వారు.. రానురాను ఆ దందా పంథా మార్చారు. నగదు అవసరం ఉన్న వ్యక్తులే లక్ష్యంగా చేసే ఆ దందాలో కొంతకాలం తనఖా రిజిస్ట్రేషన్లు చేయించుకుని ఆ తర్వాత పూర్తి నగదు చెల్లిస్తేనే తిరిగి రిజిస్ట్రేషన్లు చేసేవారు. అయితే తనఖా రిజిస్ట్రేషన్లు చేయించుకుంటే నగదు తీసుకున్న వ్యక్తులు కోర్టుకు వెళ్తే.. తమ లెక్కలన్నీ బయటకొచ్చే ప్రమాదం ఉందని గ్రహించిన వడ్డీ వ్యాపారులు.. ఇప్పుడు ఏకంగా సేల్‌డీడ్‌లు రాయించుకోవడం మొదలు పెట్టారు. నగదు అవసరం ఉన్నవారి నుంచి ఇళ, ఖాళీ స్థలాలను తమ పేరుతో కొనుగోలు చేసినట్టుగా రిజి స్ట్రేషన్లు చేయించుకుంటున్నారు. ఆ తర్వాత వడ్డీకి నగదు తీసుకున్న వారి నుంచి జరిగే చెల్లింపులు ఇతర వ్యవహా రాలన్నీ తెల్లకాగితాలపైనే రాసుకుంటున్నారు. ఇలా చేయ డం వల్ల ఎవరైనా పోలీసులను ఆశ్రయించినా.. కోర్టుకు వెళ్లినా తాము కొనుగోలు చేశామనేందుకు ఆయా డాక్యు మెంట్లను చూపిస్తోండటంతో బాధితులకు న్యాయం జరగడం లేదన్న వాదన వినిపిస్తోంది. కొందరు వడ్డీ వ్యాపా రులు పరస్పర అంగీకార పత్రాలు రాసుకుంటున్నా తాము అడిగినంత వడ్డీ చెల్లిస్తేనే తిరిగి తమ ఆస్తులను రిజిస్ట్రేషన చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**చట్టబద్ధంకాని వ్యాపారాలు.. ప్రభుత్వ ఆదాయానికి గండి**

ఎవరైనా అవసరాలకు నగదు తీసుకున్న తర్వాత సదరు వడ్డీ వ్యాపారులు చట్టబద్ధం కాని వడ్డీ వసూలు చేస్తారు. కానీ ఆయా వసూళ్లు మాత్రం కనబడవు. తీసుకున్న నగదు మొత్తంతో పాటు వడ్డీ చెల్లించినా వారికి ఆ నగదు సరిపోదు. నగదు చెల్లించడంలో వారం పది రోజులు ఆలస్యమైందా ఇక అంతే సంగతులు. మళ్లీ వడ్డీ నగదు, అసలు నగదుకు సమానమవుతోంది. ఆస్తులకు హక్కులు పొందిన అనంతరం రూ.10 నుంచి రూ.30 వడ్డీ వసూలు చేస్తున్న కొందరు వ్యాపారులు ప్రస్తుతం ఆయా ఆస్తులకు విలువలు పెరుగుతుండటంతో తిరిగి ఇచ్చేందుకు కొర్రీలు పెడుతున్నారంటూ బాధితులు వాపోతున్నారు. అలా తమ అక్రమ వడ్డీ వ్యాపారాన్ని రూ. కోట్లలో సాగిస్తున్నా వాటికి సంబంధించిన లెక్కలు మాత్రం ఎక్కడా అధికారికంగా కనిపించడకుండా జాగ్రత్తలు పడుతున్నారు సదరు వ్యాపారులు. ఒకవేళ అధికారికంగా వడ్డీ వ్యాపారం సాగించాలంటే దానికి ప్రభుత్వం నింబంధలను పాటించాల్సి ఉంటుంది. పరిమిత వడ్డీని మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు వారు సంపాదించే నగదుకు ప్రభుత్వానికి ఆదాయ పన్ను కూడా చెల్లించాలి. కానీ ఇలా అక్రమ వడ్డీ దందా సాగించేవారు ఎక్కడా ప్రభుత్వ నిబంధనలు పాటించకపోవడంతోపాటు.. వారు అధిక వడ్డీపై జరిపే లావాదేవీలకు సంబంధించి ఎలాంటి పన్ను చెల్లించని పరిస్థితి ఉంది. కొందరు అక్రమ వ్యాపారం చేసే వడ్డీ వ్యాపారులు ఆయా ఆస్తులకు హక్కులు పొందిన తర్వాత వాటిని బ్యాంకుల్లో పెట్టి నగదు పొంది బాధితుల డబ్బుతోనే సగం దందా నడిపిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## 'వడ్డీ వ్యాపారం ముసుగులో
# దౌర్జన్యం చేస్తే ఉపేక్షించేది లేదు



జిల్లాలో జరుగుతున్న అక్రమ వడ్డీ వ్యాపారంపై నిఘాను పటిష్ఠం చేస్తున్నాం. బాధితులకు చట్టపరమైన సహకారం అందిస్తాం. ఎదుటివారి ఆర్థిక అవసరాలు, కష్టాలను ఆసరాగా చేసుకుని కొందరు వడ్డీ వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అప్పులిస్తూ సకాలంలో చెల్లించలేకపోతున్న వారిని వేధిస్తే చర్యలు తప్పవు. అధిక వడ్డీలు కట్టలేక ఆర్థిక ఒత్తిడి తట్టుకోలేక అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. అలాంటి సంఘటనలు జిల్లాలో పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. నిబంధనలకు విరుద్ధంగా ఖాళీ చెక్కులు, ఏటిఏం కార్డులు, బంగారు ఆభరణాలు, పట్టాదారు పాసు పుస్తకాలు, ఇళ్లు, ఖాళీస్థలాలు, వాహనాలు కుదువ పెట్టుకుని వడ్డీలకు ఇచ్చే దళారులే అత్యధికంగా ఉన్నారు. వారిపై దృష్టిసారించాం' ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా దాడులు నిర్వహించి పలువురు వడ్డీ వ్యాపారులపై కేసులు కూడా నమోదు చేశాం.. మళ్లీ వారి పద్ధతి మారకుంటే కఠిన చర్యలు తప్పవు.

**-ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**


ఏజెన్సీలో జోరుగా వడ్డీ వ్యాపారం

భారీగా వడ్డీ వసూలు

బోర్డులు పెట్టి మరీ యధేచ్ఛగా దందా

ఏజెన్సీలో మైక్రో ఫైనాన్స్ దందాపై 'ప్రభాత సమచారం'లో ప్రచురించిన కథనం


















# ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించేలా చూడాలి

**నిర్మల్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు తమ 57 డిమాండ్ లతో కూడిన సమస్యల వినతిపత్రాన్ని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి అందజేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల తరపున ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తమ సమస్యలను నెరవేర్చే దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులకు హక్కుగా రావల్సిన డీఏ, పీఆర్సీలు దాటవేసేలా ప్రభుత్వం తీరు ఉందని ఎద్దేవా చేశారు. త్వరలో ముఖ్య మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకు వెళ్తానని, అసెంబ్లీలో సైతం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు



సభ్యులు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేతలు ప్రభాకర్ కూడాల రవికుమార్ ఎంసీ లింగన్న భూమన్న యాదవ్ నరేంద్రబాబు రవికాంత్ తదితరులు ఉన్నారు.



## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని ఆంధ్రబోర్‌లోని ఎయిర్టెల్ టవర్ ఏరియాలో గురువారం రాత్రి చోరీ జరిగింది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్మీలో పని చేస్తున్న బొప్పు శ్రీనివాస్ గురువారం తాళం వేసి వెంకట్రావు పేటలో ఓ ఫంక్షన్‌కు వెళ్లామన్నారు. శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా తలుపులు తెరిచి ఉన్నాయన్నారు. సుమారుగా రెండున్నర తులాల బంగారు గొలుసు, ఇరవై తులాల వెండి, రూ. 35 వేల నగదును దోచుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే సీఐ అల్లం నరేందర్, ఎస్ఐ గోపతి సురేష్, తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## కారు బైక్ ఢీ ఒకరు మృతి





**లక్షెట్టిపేట, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని ఆంధ్రబోర్ ప్రాంతంలో హర్ష హోటల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు దుర్మరణం పాలయ్యారు. గొల్లపెల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన చెవుల రాజలింగయ్య (62) శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో ఉత్కూర్ చౌరస్తా నుంచి బైక్‌పై ఆంధ్ర బోర్‌లోని తన కుమారుడి టైర్ దుకాణం వైపు వెళ్తుండగా, వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని కారు బైక్‌ను ఢీకొట్టి పరారయ్యింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన రాజలింగయ్యను వెంటనే కరీంనగర్ ఆసుపత్రికి తరలించినా, చికిత్స పొందుతూ మృతిచెందారు. మృతుడికి కుమారుడు ఆంధ్ర బోర్‌లో, కుమార్తె గాంధీ నగర్లో నివసిస్తున్నారు. రాజలింగయ్య చిన్న కుమారుడు చెవుల మహేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

## కన్నకొడుకును చంపిన తండ్రి

**లక్ష్మణచందా, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలో ఘోరం జరిగింది. కన్నకొడుకును ఓ తండ్రి దారుణంగా నరికి చంపివేశాడు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని మల్లాపూర్ గ్రామంలో బైనం ఎర్రన్న అనే వ్యక్తి శుక్రవారం తెల్లవారుజామున తన కొడుకు బైనం అశోక్(29)ను గొడ్డలితో నరికి చంపివేశాడు. అనంతరం నిందితుడు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. ఏఎస్పీ రాజేష్ మీనా శుక్రవారం ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హత్యకు గల కారణాలను పోలీసులు సేకరిస్తున్నారు. తండ్రి, కొడుకల మధ్య తరుచూ గొడవలు జరిగేవని స్థానికులు తెలిపారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.



## సీపీఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ



**మంచిర్యాల, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా రామకృష్ణాపూర్ పట్టణంలో శుక్రవారం సిపిఐ శ్రేణులు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ... పహల్గాం ఘటన పిరికిపంద చర్య అని మండిపడ్డారు. అందరం సంఘటితంగా ఉండే సమయం అని పేర్కొన్నారు. దాడిలో చనిపోయిన వారికి కొవ్వొత్తుల నివాళులర్పించడం జరిగింది. పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, ఉగ్రవాదులను కట్టడి చేయడంలో కేంద్రం వైఫల్యం వల్లే ఈ ఘటన చోటుచేసుకుందిని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ఆరోపించారు. అనంతరం వారి ఆత్మ శాంతి కలగాలని కోరుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ, నక్క వెంకటస్వామి, కాదండీ సాంబయ్య, మామిడి గోపి, ఎగుడ మొండి, సిర్ల ముకుందరేడ్డి, మల్లారెడ్డి, మల్లయ్య, కొమురయ్య, రాజు, శ్రీనివాస్, శంకర్, గురువయ్య, శ్రీకాంత్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో లోకో పైలట్ల ధర్నా

**బెల్లంపల్లి, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**



బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో తమ సమస్యల పరిష్కారం కోసం లోకో రన్నింగ్ స్టాప్ సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంగ్ బెల్లంపల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేశారు. ఎన్ ఎఫ్ ఐ ఆర్ పిలుపు మేరకు బెల్లంపల్లి లాబీలో లోకో రన్నింగ్ స్టాఫ్ సమస్యలపై ధర్నా చేశారు. బెల్లంపల్లి బ్రాంచ్ రైల్వే బోర్డు యొక్క ప్రవేశ పెట్టిన మల్టి డిసిప్లినరీ కమిటీ లోకో పైలట్ వర్కింగ్ విషయమై అవలంభిస్తున్న కార్మికవ్యతిరేక విధానాలకు నిరసనగా ధర్నా చేశారు. కిలోమీటర్ అలవెన్స్ 25 శాతం పెంచాలనీ, 70 శాతం ఇన్కమ్ టాక్స్ ఎక్సెంప్ట్ చేయాలనీ, అలాగే ఎన్పీఎస్, యుపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సెక్రటరీ జి శివ, వర్కింగ్ ఛైర్మెన్ అజయ్, వైస్ ఛైర్మన్ కంచన్ కుమార్, డివిజనల్ అండ్ జోనల్ యూత్ సభ్యులు, వి శ్రీనివాస్, తుషార్ కుమార్, రవినాష్ కుమార్, సంఘ్ సీనియర్ సభ్యులు తిరుపల్ నాయక్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించి,
# ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

**ఉట్నూర్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ మండలం దంతనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సనావుల్లా ఖాన్ హైదరాబాదులోని రెనోవా సెంచరీ ఆసుపత్రిలో ఓపెన్ హార్ట్ సర్జరీ చేసుకొని చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆసుపత్రికి చేరుకొని సనావుల్లా ఖాన్‌ను పరామర్శించారు. ఆస్పత్రి వైద్యులతో మాట్లాడారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎమ్మెల్యే తనవంతుగా రూ. 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.





## పోలీస్ స్టేషన్‌ను
## తనిఖీ చేసిన డీసీపీ

**చెన్నూర్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

చెన్నూరు పోలీస్ స్టేషన్ ను శుక్రవారం సాయంత్రం మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సిబ్బందితో మాబ్ ఆపరేషన్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు సంఘ విద్రోహక శక్తులు అక్రమంగా గుమిగూడి గొడవలు చేసే సమయంలో వారిని ఏ విదంగా చెదరగొట్టాలో వివరించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడి ఆత్మస్థైర్యంతో పనిచేయాలని తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, సీఐ దేవేందర్ రావు, ఎస్సైలు సుబ్బారావు, వెంకటేశ్వర రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైలు కింద పడి
## యువకుడి ఆత్మహత్య

**మంచిర్యాల, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కుర్మపల్లి ఏరియా నంన్నూర్ ప్రాంతానికి చెందిన ఎలిగేటి నాగరాజు (30) అనే యువకుడు రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సత్యం తెలిపారు. మృతి చెందిన యువకుడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీరామ్ ఫైనాన్స్ ప్రైవేట్ కంపెనీలో రికవరీ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన ఘటన వద్ద యువకుడి బైక్ పార్క్ చేసి ఉందని వివరించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించినామని తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని వెల్లడించారు.





## పూనకాలు తెప్పిస్తున్న అఖండ 2 లేటెస్ట్ అప్డేట్

బాలయ్య 'అఖండ' భారీ విజయం తర్వాత అఖండ 2: తాండవం పై అంచనాలు పెరుగుతున్నాయి. బాలయ్య, బోయపాటి కాంబోలో రాబోతున్న నాల్గవ చిత్రమిది. ఇప్పటికే సగం చిత్రీకరణ పూర్తిచేసిన బోయపాటి.. ప్రస్తుతం నెక్స్ట్ షెడ్యూల్ కోసం లొకేషన్ల వేటలో ఉన్నారు. ఈ క్రమంలో దీనికి సంబంధించిన లేటెస్ట్ అప్డేట్ బయటకు వచ్చింది. నెల రోజుల షెడ్యూల్ కోసం ఈ చిత్ర బృందం వచ్చే నెల జార్జియా వెళ్తున్నట్లు సమాచారం. మే 2 నుంచి జార్జియా షెడ్యూల్ మొదలు కానుంది. బాలకృష్ణ, ఇతర ప్రధాన నటులకు సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరించడానికి జార్జియాలో అద్భుతమైన లొకేషన్స్ కోసం అన్వేషిస్తున్నారట డైరెక్టర్ బోయపాటి. 'గౌతమిపుత్ర శాతకర్ణి' తర్వాత మరోసారి బాలయ్య సినిమా షూటింగ్ జార్జియాలో జరుగుతోంది.



## బీచ్‌లో బుసలు కొడుతున్న సుప్రీత..

నటి సురేఖావాణి కూతురు సుప్రీత సోషల్ మీడియాలో మరో హాట్ ఫొటో షూట్ తో రెచ్చిపోయింది. బీచ్ లో కాక్ టేల్ తాగుతూ ఫోజులిచ్చింది. ఈ ముద్దుగుమ్మ గ్లామర్ షో కుర్రాళ్లను ఫిదా చేస్తోంది. ఈ ఫొటోలు మీరు కూడా చూసేయండి.బీచ్ గ్లామరస్ ఫోజులతో సుప్రీత అందాల ఆరబోత అదుర్స్. కాక్ టేల్ తాగుతూ ఈ ముద్దుగుమ్మ హాట్ ఫోజులు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. తరచూ సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటోలతో అమ్మడు గ్లామర్ షో. బికినీలో సుప్రీత అందాలు కుర్రకారును ఫిదా చేస్తున్నాయి. నటి సురేఖావాణి కూతురిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ . బిగ్ బాస్ ఫేమ్ అమర్ దీప్ జోడీగా మొదటి సినిమా చేస్తున్న సుప్రీత. ఎల్లప్పుడూ సోషల్ మీడియాలో ఫుల్ యాక్టీవ్ గా కనిపించే ఈ బ్యూటీకి ఇన్ స్టాలో 8 లక్షల ఫాలోవర్లు ఉన్నారు



## సూర్య క్రేజీ అప్డేట్..

టాలీవుడ్ మహానటి కీర్తిసురేష్ పెళ్లి తర్వాత కూడా సినిమాలు చేస్తూ కెరీర్ లో బిజీగా ముందుకెళ్తోంది. ఈ క్రమంలో కీర్తి నెక్స్ట ప్రాజెక్ట్ కి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ వైరల్ అవుతోంది. వెంకీ అట్లూరి - సూర్య కాంబోలో '796CC' వర్కింగ్ టైటిల్ తో ఓ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాలో కథానాయికగా కీర్తి సురేష్ ని ఎంపిక చేసేందుకు పరిశీలిస్తున్నారట మేకర్స్. ఇప్పటికే డైరెక్టర్ వెంకీ ఆమెకు స్క్రిప్ట్ వినిపించగా సానుకూలంగా స్పందించారట. దీంతో ఆమె ఫైనల్ కాల్ కోసం వెయిట్ చేస్తున్నారని సమాచారం. కీర్తి పాన్ ఇండియా ఆకర్షణ, నటన నైపుణ్యం కారణంగా ఈ ప్రాజెక్ట్ కి ఆమె అనువైన ఎంపిక అని భావించారట మేకర్స్. అయితే ఈ సినిమాలో కథానాయికగా కీర్తి సురేష్ ని ఎంపిక చేసేందుకు పరిశీలిస్తున్నారట మేకర్స్. ఇప్పటికే డైరెక్టర్ వెంకీ ఆమెకు స్క్రిప్ట్ వినిపించగా సానుకూలంగా స్పందించారట. దీంతో ఆమె ఫైనల్ కాల్ కోసం వెయిట్ చేస్తున్నారని సమాచారం. కీర్తి పాన్ ఇండియా ఆకర్షణ, నటన నైపుణ్యం కారణంగా ఈ ప్రాజెక్ట్ కి ఆమె అనువైన ఎంపిక అని భావించారట మేకర్స్.



## తమన్నా రూట్ కరెక్ట్

రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు.ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సీరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉందన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది. ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు అంటే అమ్మడి మార్కెట్ మీద నమ్మకం తో పాటు కంటెంట్ మీద ఉన్న కాన్ఫిడెంట్ కూడా ఉంటుంది. ఐతే తమన్నా నెక్స్ట ఇలాంటి ఫిమేల్ సెంట్రిక్ ప్రాజెక్ట్ లు చేసినా కాస్త జాగ్రత్త పడితే మళ్లీ కెరీర్ జోష్ తెచ్చే రిజల్ట్ అందుకునే ఛాన్స్ ఉంటుంది.



## పేకాటరాయుళ్ల అరెస్ట్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిరుపెల్లి ఏరియాలో శుక్రవారం పేకాట ఆడుతున్న పదిమందిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి పది మొబైల్ ఫోన్లు, పేకాట మొక్కలు, రూ 79, 500లు నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిపై ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో పోలీసులు కేసు నమోదు చేశారు. అరెస్టయిన వారిలో మహేందర్, రాజేష్, అనిల్, సందీప్, శంకర్, వినోద్ రెడ్డి, రవీందర్, రమేష్, లక్ష్మన్న, జితేందర్ లు ఉన్నారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## వివాహితపై లైంగికదాడి

**ముథోల్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
మండలంలోని మొగ్గి గ్రామానికి చెందిన యువకుడు సునీల్‌పై శుక్రవారం అత్యాచారం కేసు నమోదైనట్లు ఏఎస్సై భానుప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అదే గ్రామానికి చెందిన ఓ వివాహిత ఉదయం 11 గంటల సమయంలో గ్రామ సమీపంలో కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లింది. అక్కడే ఉన్న సునీల్ ఆమెను వంతెన పైపులోకి లాక్కెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. గాయాలతో ఇంటికి చేరకున్న బాధితురాలు భర్తకు విషయం తెలిపింది. అనంతరం తానూరు పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఏఎస్సై తెలిపారు. బాధితురాలిని చికిత్స కోసం భైంసా ఆస్పత్రికి తరలించినట్లు ఏఎస్సై పేర్కొన్నారు.

## వడదెబ్బతో ఒకరి మృతి

**మందమర్రి, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**



పట్టణంలోని అంగడి బజార్ కు చెందిన వ్యక్తి వడ దెబ్బకు గురై మృతి చెందిన ఘటన పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని అంగడిబజార్ ప్రాంతంలో నివాసముండే వేమూరి కరుణాకర్(72) వడదెబ్బకు గురై గురువారం రాత్రి మృతి చెందారు. మృతుడు పనినిమిత్తం మధ్యాహ్నం పాత బస్టాండ్ కు వెళ్లి పనులు ముగించుకుని ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకున్నాడు. సాయంత్రం వాంతులు చేసుకోవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లెలోగా మృతి చెందాడని మృతుని కుటుంబ సభ్యులు విలపించారు. మృతినికి భార్య, కుమారుడు ఉన్నారు.

## చిత్ర యూనిట్‌కు సన్మానం

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
ఈ నెలలో విడుదలయ్యి ప్రేక్షకాదరణ పొందుతున్న జగమెరిగిన సత్యం తెలుగు సినిమా శుక్రవారం కాగజ్ నగర్‌లోని వెంకటరమణ థియేటర్ రిలీజ్ అయ్యింది. కాగా సినిమా దర్శకుడు పాలే తిరుపతి పెంచికల్‌పేట్ మండలం చేడ్వాయి వాస్తవ్యుడు కావడం విశేషం. పాలే తిరుపతి, ప్రొడ్యూసర్ విజయభాస్కర్‌తో కలిసి చిత్రాన్ని నిర్మించారు. సోషల్ మీడియా ప్రముఖులు చప్పిడే కొండయ్య, మోహన్ ఆధ్వర్యంలో సన్మానించారు.



# నామినేషన్ పద్ధతిలో బొగ్గుబ్లాకులు అప్పగించాలి




**ఆసిఫాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలోని బొగ్గు బ్లాకులను నామినేషన్ పద్ధతిలో సింగరేణి సంస్థకే కేటాయించాలని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం గోలేటి టౌన్ షిప్‌లోని జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జీఎం విజయ భాస్కర్రెడ్డికి వినతిపత్రం అందించారు. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించేందుకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, మెడికల్ కార్డులు అందించాలన్నారు. కార్మిక కాలనీలకు రక్షిత మంచినీటి సరాఫరా చేయడంతోపాటు మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. గోలేటి ఓసీపీని త్వరగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నాయకులు మంగీలాల్, వెంకటేశం, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రమేశ్, సమ్మయ్య, ఓదెలు పాల్గొన్నారు.

# 'భూభారతి'తో సమస్యలకు పరిష్కారం





**నార్నూర్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం నూతనంగా రూపొందించిన భూభారతి చట్టంతో భూ సమస్యలకు సత్వర పరి ష్కారం లభించనుందని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గాదిగూడ మండలంలోని రైతు వేదిక భవనంలో, నార్నూర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. భూభారతి చట్టంతో సాదాబైనామా ద్వారా కొనుగోలు చేసిన భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఆధార్‌లాగే ప్రతీ భూ కమతానికి భూధార్ కార్డు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. నార్నూర్ మండలవాసుల సహకారంతోనే నీతి ఆయోగ్ బ్లాక్లో భాగంగా ప్రధాని మోదీ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగిందన్నారు. మండలంలోని బలాన్పూర్ చెరువులో చేపడుతున్న పూడికతీత పనులను కలెక్టర్ ప్రారంభించారు.



# పరిశుభ్రతతోనే దోమల నియంత్రణ



**ఆదిలాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నియంత్రణ సాధ్యమవుతుందని డీఎంహెచో నరేందర్ రాథోడ్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని డీఎంహెచ్‌వో కార్యాలయంలో వైద్య సిబ్బందికి శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కీటక జనిత వ్యాధుల నివారణపై ముద్రించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఈ ఏడాది ఒక్క మలేరియా కేసు కూడా నమోదు కాలేదన్నారు. దీనికి వైద్య సిబ్బంది ఎంతగానో కృషి చేశారన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న పీహెచ్సీలు, సబ్ సెంటర్లు, పల్లె దవఖానాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి శ్రీధర్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే గౌరవం : కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
విద్యతోనే గౌరవం దక్కుతుందని ఇటీవల యూపీఎస్సీ విడుదల చేసిన ఫలితాల్లో రాంటెంకి సుధాకర్ ర్యాం కు సాధించడం గర్వ కారణమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. యుపిఎస్సిలో 949 ర్యాంకు సాధించిన సుధా కర్ తల్లిదండ్రులు రాంటెంకి లలిత, సోమయ్య లను జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాలతో కలిసి కౌటాల మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల గ్రామం బాదంపల్లి నుండి రాంటెంకి సుధాకర్ యుపిఎస్సిలో 949 ర్యాంకు సాధించడం జిల్లాకే గర్వకారణమన్నారు.



## 'ఉపాధి' సమస్యలు పరిష్కరించాలి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లంకా రాఘవులు డిమాండ్ చేశారు. పనిప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వం నిర్ణయించిన కూలీ రూ.307లో కోత పెట్టకుండా పూర్తిగా చెల్లించాలనే డిమాండ్తో కలెక్టరేట్ ఎదుట ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.స్వామి, కె.ఆశన్న, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా నివారణకు అందరూ సహకరించాలి

### డీఎంహెచ్‌వో రాజేందర్

**సారంగాపూర్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
మలేరియా నివారణకు వైద్యసిబ్బందితోపాటు ప్రజలంతా సహకారం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ కోరారు. ప్రపంచ మలేరియా నివా రణదినం సందర్భంగా స్థానిక పీహెచ్‌సీ నుంచి ర్యాలీగా వెళ్లి ప్రజలకు మలేరియా వ్యాధి, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా సహా ఇతర కీటకజనిత వ్యాధుల నివారణకు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మలేరియా అత్యంత ప్రమాదకరమైన జ్వరం అని తెలిపారు. అయితే దీనిని నివా రించడానికి ప్రజల అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు. ఇంటి ఆవరణను శుభ్రంగా ఉంచుకోవడంతోపాటు మురికి నీరు నిలువలేకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం వైద్యసిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి రోజువారీ కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, మాస్ మీడియా అధికారి బారె రవీందర్, డాక్టర్ అబ్దుల్ జవాద్, సూపర్వైజర్లు ఉష, శ్రీనివాస్, ప్రేంసింగ్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.





# భూ భారతి చట్టం అమలుతో
# భూ సమస్యలకు స్వస్తి

■ రైతుల సమస్యలు వింటూ.. అవగాహన కల్పిస్తూ ■ భూభారతి అవగాహన సదస్సులో కలెక్టర్ రాజర్షి షా
■ సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన కలెక్టర్, అధికారులు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
రైతుల సమస్యలను ఓపిగ్గా వింటూ... భూ భారతి చట్టంపై వారికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా అవగాహన కల్పిస్తున్నారు. నూతనంగా ఏర్పడిన చట్టంపై జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం జిల్లాలోని మారుమూల ప్రాంతమైన గాదిగూడలో భూ భారతి ఆర్.ఓ ఆర్ చట్టం పై అవగాహన సదస్సులో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, సబ్ కలెక్టర్ యువరాజ్, ఏ.ఎన్.వి వైస్ చైర్మన్ మారుతి తో కలసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, అన్ని రంగాల్లో అభివృద్ధి , మౌలిక వసతుల కల్పనలో ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి దిశగా ముందుకు వెళుతున్నామని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, రైతులు ఈ చట్టం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ తయారీ, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం అభిస్తోందన్నారు. వారసత్వంగా వచ్చిన భూములను మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలం లో విచారణ, భూమి హక్కులు ఏ విదంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేసుకోవచ్చన్నారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, భూ దార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, అబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ్ రెవెన్యు రికార్డుల నిర్వహణ, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైనా ప్రభుత్వ భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారాలు ఉంటాయని అన్నారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. అనంతరం నార్నూర్ మండల కేంద్రంలోని సన్న బియ్యం లబ్ధిదారుడు సుకుమార్ ఇంట్లో కలెక్టర్ భోజనం చేసి కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఇతర అధికారులు ఉన్నారు.





## ఉగ్రదాడికి వ్యతిరేకంగా నిరసన

**లక్ష్మణచందా, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
జమ్మూ కశ్మీర్ పహల్గాంలో జరిగిన దాడి పిరికిపందల చర్య అని మండలంలోని ముస్లిములు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మసీదులో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న అనంతరం వారు మాట్లాడుతూ పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు. భారతదేశం లాంటి లౌకిక రాజ్యంలో మతాన్ని బట్టి దాడులు చేయడం దుర్మార్గమన్నారు. మృతులకు సంఘీభావంగా శ్రద్ధాంజలి ఘటిస్తూ, సేవ్ కశ్మీర్ ,మతం కంటే మానవత్వం గొప్పదని నినాదాలు చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా భారతీయులందరమూ కలిసి కట్టుగా ఉండి, దాడులను తిప్పి కొట్టాలని పేర్కొన్నారు. దాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని అల్లాని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణచాంద జామా మసీదు కమిటీ సభ్యులు, మజీద్ ఇమామ్ అబ్రార్, మొహమ్మద్ ఆదిల్, మహమ్మద్ షఫీ, సిరాజ్, అస్గర్, అజార్, అఫ్జల్, దిల్షాద్, షాదుల్లా, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలందించాలి

**కుమ్రంభీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారి**

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం మండలంలోని అడదస్నాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఆధునిక సౌకర్యాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేస్తుందని, నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం త్రాగునీటి వనరుల లభ్యతను నీటి నాణ్యతను పరిశీలించారు. వేసవికాలంలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలలో అవసరమైనతే కొత్త బోరు బావులు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, నీటి సరఫరా శాఖ ఇంజనీర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బుద్ధుని జయంతి ఉత్సవాలకు ఆహ్వానం

**సిర్పూర్ (టి), ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
సిర్పూర్ (టీ) మండల కేంద్రంలోని మీని ట్యాంక్ బండ్ (నాగమ్మ చెరువు) వద్ద మే 12న భగవాన్ బుద్ధుని 2569వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ను శుక్రవారం కాగజ్‌నగర్ లోని వారి నివాసంలో కమిటీ సభ్యులు కలిసి ఆహ్వానించారు. అనంతరం జయంతి పోస్టర్లను ఆర్.ఎస్.పీ. ఆవిష్కరించారు.





## ప్రతీ కూలీకి ఉపాధి కల్పించాలి

**తలమడుగు, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్కార్డు కలిగిన ప్రతీ కూలీకి ఉపాధి పనులు కల్పించాలని డీఆర్డీఏ ఏపీడీ రవీందర్ రాథోడ్ అన్నారు. మండలంలోని కప్పరిదేవి, ఝరి, డోర్లీ, గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. వేసవి నేపథ్యంలో పని ప్రదేశాల్లో కూలీలకు ఇబ్బంది లేకుండా నీడ, తాగునీరు వంటి కనీస వసతులు కల్పించాలన్నారు. అనంతరం ఝరి గ్రామ సమీపంలో చేపడుతున్న చెక్‌డ్యాం పనులను పరిశీలించారు. ఆయన వెంట ఈజీఎస్ ఏపీవో మేఘమాల, ఈసీ ప్రవీణ్ రావ్, టెక్నికల్ అధికారి మల్లేశ్, ఉపాధి సిబ్బంది స్వామి ఉన్నారు.

## పిల్లల కథల పుస్తకం ఆవిష్కరణ

**ఆదిలాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
పిల్లలతో కథలు రాయించడంతో పాటు స్వయంగా కథల పుస్తకం రాయడం అభినందనీయమని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జైనథ్ మండలంలోని లక్ష్మీపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోరెడ్డి అశోక్ రాసిన 'స్ఫూర్తి పిల్లల కథలు' అనే పుస్తకాన్ని శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఆవిష్కరించారు. ఇందులోని కథలు పిల్లల్లో నైతిక పరివర్తనకు, వ్యక్తిగత మార్పునకు దోహదపడతాయన్నారు. కథల పుస్తకం అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డీఈవో శ్రీనివాస్ రెడ్డి, డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్, సంక్షేమ అధికారి మిల్కా, సెక్టోరియల్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నిప్పంటుకుని జొన్న పంట దగ్ధం



**ముథోల్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఆష్ట గ్రామానికి చెందిన రైతు రవి లింగారెడ్డికి చెందిన నాలుగెకరాల మొక్కజొన్న పంట శుక్రవారం షార్ట్‌సార్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. వారం క్రితం లింగారెడ్డి మొక్కజొన్నను కోసి చేనులోనే ఆరబెట్టాడు. తన పొలం మీదుగా విద్యుత్‌లైన్ ఉండగా మధ్యాహ్నం ఈదురు గాలులు వీచాయి. తీగలు ఒకదానికొకటి రాసుకోగా నిప్పు రవ్వలు ఎగిసిపడి మొక్కజొన్న పంట మీద పడగా కాలిబూడిదైంది. ఈ ప్రమాదంలో నాలుగెకరాల పంట పూర్తిగా దగ్ధమైందని బాధితుడు తెలిపాడు. రెవెన్యూ అధికారులు నారాయణ పటేల్, సరస్వతీ పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదించి పరిహారం అందేలా చూస్తామని తెలిపారు.

**సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలో..**

**సారంగాపూర్** : మండలంలోని జామ్ గ్రామానికి చెందిన రైతు మగ్రిపెద్ద భోజన్నకు చెందిన నూర్పిడికి సిద్ధంగా ఉన్న జొన్న పంటకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుని దగ్ధమైంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. భోజన్న ఎకరం జొన్న పంటను కోయించి పొలంలోనే ఆరబెట్టాడు. ఉదయం 11 గంటలకు పొలం వద్దకు వెళ్లి ఎండ ఎక్కువ కావడంతో ఇంటికి వెళ్లాడు. సాయంత్రం మరోసారి పొలానికి వెళ్లి చూడగా అప్పటికే జొన్న పంటకు నిప్పంటుకుంది. గమనించి తోటిరైతుల సహాయంతో మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశాడు. జిల్లాకేంద్రంలోని ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించాడు. ఫైర్ ఇంజన్ ఆలస్యంగా చేరడంతో అప్పటికే ఎకరం జొన్న పంట అగ్నికి ఆహూతైంది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట కళ్లముందే కాలిపోగా భోజన్న బోరున విలపించాడు.





# దంచికొడుతున్న ఎండలు

- ఉమ్మడి జిల్లాలో నిప్పుల కుంపటి..
- రికార్డు స్థాయిలో 45.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు..

**ఆదిలాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి జిల్లాలో భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. రోజురోజుకు పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి.. ఉదయం 8 గంటలు దాటిందంటే చాలు ఇంటి నుంచి బయటకు వెళ్లేందుకు జనాలు జంకుతున్నారు. రికార్డు స్థాయిలో ఈ ఏడాది ఏప్రిల్‌లోనే నిప్పుల కుంపటి తలపిస్తున్నాయి. శుక్రవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్, ముథోల్‌లో 45.2డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. మంచిర్యాల జిల్లా భీమిని, ఆదిలాబాద్ జిల్లా మావలలో 45.1 డిగ్రీలు, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని కెరమెరిలో 45 డిగ్రీలు నమోదయ్యాయి. రెండుమూడు రోజులుగా ఉమ్మడి జిల్లాలో భానుడు భగ్గుమంటున్నాడు. ఎండ తీవ్రతకు జనాలు తల్లడిల్లిపోతున్నారు. పంట పొలాలకు వెళ్లి పనులు చేసుకునే కూలీలు, రైతులు, ఉపాధిహామీ కూలీలు, చిరు వ్యాపారులు ఎండ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి 8 గంటలు దాటినా ఎండ వేడిమితో సతమతం అవుతున్నారు. జనాలు ఇంటినుంచి బయటకు వెళ్లకుండా కూలర్లు, ఏసీలకు అతుక్కుపోతున్నారు. మూగ జీవులకు నీళ్లు దొరకక అల్లాడుతున్నాయి. ఏప్రిల్‌లోనే పరిస్థితి ఇలా ఉంటే.. ఇక రానున్న మే నెలలో దీని తీవ్రత మరింతగా పెరిగే అవకాశాలు లేకపోలేదని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వర్షాకాలం సీజన్‌లో భారీ వర్షాలు కురవకపోవడం ఈసారి తీవ్రమైన ఎండలకు కారణం అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతు న్నాయి. తాజాగా ఎండల పరిస్థితి జన సంచారానికి తీవ్ర మైన అడ్డంకిగా మారుతున్నాయి. ప్రభుత్వ పనులతో పాటు వ్యవసాయ మార్కెట్లలో ధాన్యం అమ్ముకునేందుకు వస్తున్న రైతులకు ఎండలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.

మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత పెరిగిపోవడంతో జిల్లా కేంద్రంలోని ముఖ్య కూడళ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. శుక్రవారం వడ దెబ్బతో ఇద్దరు మృతి చెందారు. గత వారం రోజులుగా ఉమ్మడి జిల్లాలో వడ దెబ్బ మృతుల సంఖ్య పెరుగుతోంది.. దీంతో అసరమైతే తప్ప బటయ తిరగొద్దని, తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**సింగరేణిలో ఆందోళనకరం..**

భారీ ఎండలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విస్తరించి ఉన్న సింగరేణి ప్రాంతంలో ఆందోళనకరంగా మారుతున్నాయి బెల్లంపల్లి, మందమర్రి, మంచిర్యాల, శ్రీరామ్‌పూర్, ఆసిఫాబాద్, తాండూర్, గోలేటి, తిర్యాని, కాజీపేట ప్రాంతాల్లో తీవ్రమైన వేడి పెరిగింది. సిర్పూర్ పేపర్ మిల్ విస్తరించి ఉన్న కాగజ్‌నగర్ టౌన్ సహా పరిసర ప్రాంతాల్లోనూ ఎండ తీవ్రత విపరీతంగా పెరగడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ముఖ్యంగా సింగరేణి కార్మికులు ఎండ తీవ్రతను తట్టుకోలేని పరిస్థితి కనిపిస్తోంది.. అధిక ఉష్ణోగ్రత కారణంగా అత్యవసరమైతే మినహా ప్రజలు బయటకు రావద్దని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వరుసగా మరో మూడు రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో ఆందోళన తీవ్రమవుతోంది.



### బీఆర్ఎస్ రజతోత్సవ సభను

# విజయవంతం చేయాలి

**కుంటాల, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

ఏప్రిల్ 27న వరంగల్ లో జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కుంటాల మండలం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం తిమ్మాపూర్, గొల్లమాడ, అంబకంటి, ఓలా, సూర్యాపూర్, కల్లూరు గ్రామల నాయకులకు పార్టీ కండువాలను పోస్టర్లను అందజేశారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని వివరించి, సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల కన్వీనర్ దత్తాత్రి, దశరథ్ సూచించారు.

# భారత పౌరుల జోలికొస్తే ఊరుకోం

### ముస్లిం మతపెద్దలు, నాయకులు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

భారత పౌరుల జోలికి వస్తే ఊరుకునేది లేదని జామా మస్జిద్ ఇమామ్ మొహమ్మద్ అయాజ్ అష్రఫీ, నాయకులు అబ్దుల్ ఫయాజ్, అబ్దుల్ రహమాన్ అన్నారు. కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడికి ఖండిస్తూ శుక్రవారం జామా మసీదు, హుదా మస్జిద్‌లలో నమాజ్ అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి నమాజ్ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమాయకులైన భారత పౌరులపై ఉగ్రవాదులు దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కొంతమంది ఇస్లాంకు చెడు పేరు తేవాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. సమైక్యతకు నిదర్శనం భారతదేశమన్నారు. భారతదేశ సమైక్యతను దెబ్బతీసే విధంగా కుట్రలు పన్నుతున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్క భారత పౌరుడు ఈ దాడికి ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు షబ్బీర్, సాజిద్, సాలం, ఎండి అహ్మద్, తాజ్, ఇమ్రాన్, లాయక్ హుస్సేన్ , షాహిద్ హుస్సేన్, అఖిల్, ముబాషిర్, నజీర్, గులాం జవిద్, అబ్దుల్లా బిన్ ఉమర్, మోసిన్ బిన్ అమర్, అవున్ బిన్ అలీ, ఖాలీద్ బిన్ అబ్దుల్లా, హసన్ బిన్ ఖలీద్, అఖిల్ ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నిర్మూలనకు కృషి



**మంచిర్యాల డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్**

**మంచిర్యాల, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో మలేరియా నిర్మూలనకు కృషి చేస్తున్నామని డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్ పేర్కొన్నారు. ప్రపంచ మ లేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ దోమల బెడద లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పారిశుధ్య సిబ్బంది నీటి నిల్వ ఉన్న ప్ర దేశా లను గుర్తించి శుభ్రం చేయాలని, దోమలు గుడ్లు పెట్టకుండా నీటి నిల్వ ప్రదేశాలను వారానికి ఒకసారితీసివేయాలన్నారు. వారంలో ఒక రోజు డ్రైడే పాటించాలన్నారు. జిల్లాలో 2025 సంవత్సరంలో ఇప్పటి వరకు 23,375 మందికి పరీక్షలు చేశామని, ఒకరికి మాత్రమే మలేరియా నిర్ధారణ అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు అనిత, శివ ప్ర తాప్, అశోక్, సునీత, అమర్, రాము, రజిత, సబ్ యూనిట్ అధికారు లు నాందేవ్, జగదీష్, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, కమ్యూనిటీ హెల్ అధికారి మూర్తి, సుమన్, పద్మ పాల్గొన్నారు.

### గిరిజన ప్రాథమిక పాఠశాలలో

# మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

### ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా

**ఉట్నూర్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

ఐటీడీఏ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా అన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండలంలోని దేవుగూడ గ్రామంలో ఉన్న టీడబ్ల్యూపీఎస్ స్కూల్‌ను బెంగళూరుకు చెందిన ప్రముఖ రాకెట్ సాఫ్ట్ వేర్ సంస్థ డైరెక్టర్ శాంతి, ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా సందర్శించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో అన్ని ప్రాథమిక పాఠశాలలో శిశు బెంచెస్ లను బెంగళూరులోని రాకెట్ సాఫ్ట్వేర్ సంస్థ ద్వారా 6000 విద్యార్థులకు సరిపోయే 30 వేల శిశు చెంచెస్ లను అందజేయడం జరిగుతుందన్నారు. గిరిజన విద్యాభివృద్ధిలో సహకారం అందిస్తున్నటువంటి రాకెట్ సాఫ్ట్వేర్ డైరెక్టర్ కి అభినందనలు తెలియజేశారు. అదే విధంగా అదిలాబాద్‌లో 5, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని 4 మొత్తం తొమ్మిది పాఠశాలలకు సైన్స్ ల్యాబ్ పరికరాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇంద్రవెల్లిలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలికలు సైన్స్ ల్యాబ్ ను ప్రారంభిం చారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏసీఎంఓ జగన్, సంస్థ మేనేజర్ దీపక్, ఐటి ఇన్చార్జ్ రామారావు ప్రధానోపాధ్యా యులు ప్రకాష్ పాల్గొన్నారు.

# నంబర్ ప్లేట్లు మార్చితే చర్యలు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

ఇతరుల వాహనాల నంబర్ ప్లేట్లు కలిగి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటా మని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి హెచ్చరించారు. నకిలీ నంబర్ ప్లేట్లు వాడుతున్న ఇద్దరిపై ఆదిలాబాద్ వన్‌టౌన్, బజార్‌హత్నూర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసినట్లు పేర్కొ న్నారు. ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాథోడ్ సతీశ్ తన ద్విచక్ర వాహనానికి ట్రాఫిక్ చలాన్లు పడకూడదని బేలకు చెందిన ఓ వ్యక్తి కారు నంబర్‌తో తిరుగుతుండగా అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బజార్‌హత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సూర్య వంశీ ప్రకాశ్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు.



# ఉగ్రదాడి నిరసిస్తూ నిరసన

**నిర్మల్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు మైనార్టీ నాయకులు జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జున్ మత్ అలీ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మసీదు వద్ద ఉగ్రదాడిని నిరసిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత దేశంలో ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు ఉగ్రవాదులు ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని అటువంటి వారిని ప్రభుత్వం పట్టుకొని కఠినంగా శిక్షించాలని గ్రంథాలయ చైర్మన్ తెలిపారు. దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం మరింత కఠినమైన చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఏలేటికి సన్మానం

**నిర్మల్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మార్గం డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు భూసారపు గంగాధర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు శుక్రవారం నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని కలిసి సన్మానం చేశారు. ఎన్టీఆర్ మార్క్ కాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని కాలనీ అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యేకు సూచించగా ఆయన ఆ సమస్యల పరిష్కారానికి తక్షణం కృషి చేస్తారని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శివరాం వెంకటేష్ పల్స గజ్జరం నరసయ్యా రాజేశ్వర్ లింగం ప్రభాకర్ భూషణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# న్యాయవాదుల నిరసన ర్యాలీ

**ఆదిలాబాద్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్తాన్ను ప్రపంచ చిత్రపటంలో లేకుండా చేయాలని ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్రాల నగేష్ డిమాండ్ చేశారు. కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడిని ఖండిస్తూ న్యాయవాదులు శుక్రవారం జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఇందులో ప్రధాన కార్యదర్శి డీఎస్పీ శర్మ, ఉపాధ్యక్షుడు చందూసింగ్, ముజాయిద్ హుస్సేన్ పాల్గొన్నారు.

# అందరికీ న్యాయం జరగాలన్నదే భారత్ సమ్మిట్ ఉద్దేశ్యం






- నెహ్రూ అలీనోద్యమానికి స్ఫూర్తిగా సమ్మిట్
- భారత్ సమ్మిట్‌తో తెలంగాణకు మేలు..
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

**ఖానాపూర్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌తో తెలంగాణకు మేలు జరుగుతుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని నోవాటెల్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అహింసా, సత్యం, న్యాయం, ప్రజాస్వామ్యం వంటి కాంగ్రెస్ పార్టీ మూల సూత్రాలపై నెహ్రూ ఆలినోద్యమానికి స్ఫూర్తిగా తీసుకొని ఈ సమ్మిట్ జరుగుతుందని తెలిపారు. దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భరత్ సమ్మిట్ ను నిర్వహిస్తుందని అన్నారు. ఈ సమ్మిట్‌లో యువత రాజకీయం, సమాచార వాస్తవాలు అపోహలు, లింగ సమానత్వం, మహిళల హక్కులు తదితర అంశాలపై చర్చ జరిగినట్లు ఆయన తెలిపారు.



# మతం కంటే మానవత్వం గొప్పది

- పహల్గామ్ దాడిని ఖండించిన ముస్లిములు
- ఉట్నూర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ

**ఉట్నూర్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

జమ్మూ కశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదుల దాడికి నిరసనగా శుక్రవారం రాత్రి ఉట్నూర్‌లో ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జామ మస్జీద్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు పెద్ద ఎత్తున కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నల్ల బ్యాడ్జిలను ధరించి నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. 28 మంది భారత పౌరులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఈ ఘటన దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. దాడులకు పాల్పడ్డ ఉగ్రవాదులను గుర్తించి వారిపై ప్రతీకారం తీర్చుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జామ మస్జీద్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇబ్రహీం, మస్జీద్ ఇమామ్, ఖతీబ్ మౌలానా మొహమ్మద్ కలీం ఖాష్మి, జర్నలిస్ట్ సయ్యద్ కరీం, కాంగ్రెస్ నాయకులు దాసండ్ల ప్రభాకర్, హిందూ ఉత్సవ సమితి నాయకులు అరకిల్ల అశోక్‌తో పాటు స్థానికులు పాల్గొన్నారు.




# ఆర్కే-7గని సింగరేణికే తలమానికం

- కంపెనీ డైరెక్టర్లు సత్యనారాయణరావు, వెంకటేశ్వర్లు
- ఘనంగా గని స్వర్ణోత్సవాలు
- ఉత్తమ ఉద్యోగులకు జ్ఞాపికలు..

**మంచిర్యాల, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

ఆర్కే-7 గని సాంకేతికతలో సింగరేణికే తలమానికమని సింగరేణి డైరెక్టర్లు అన్నారు. గని 50సంవత్సరాలు జీవిత కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం స్వర్ణోత్సవాలు ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్(ఈఅండం) డి.సత్యనారాయణరావు, డైరెక్టర్(పీపీ) కే.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపెనీలోనే మొట్టమొదట ఎస్డీఎల్ యంత్రాలను ఈ గనిలోనే ప్రవేశపెట్టామని తెలిపారు. మ్యాన్ రైడింగ్ యంత్రాలనూ ఇక్కడే ప్రవేశపెట్టామని, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, రక్షణ చర్యల్లో గనికి మంచి చరిత్ర ఉందని అన్నారు. కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. అనంతరం ఉద్యోగులకు జ్ఞాపికలు అందజేశారు. గనిపై మైసమ్మ ఆలయంలో హోమాలు, పూజలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్, ఎస్టీపీపీ ఈడీ చిరంజీవులు, బెల్లం పల్లి రీజియన్ క్వాలిటీ జీఎం సుశాంత్ సాహూ, గుర్తింపు సంఘం శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీసైదా, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంక టేశ్వరరెడ్డి, ఏఐటీయూసీ నాయకులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు శంకర్ రావు టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి,బీఎంఎస్ ఉపాధ్యక్షుడు శ్రీధర్రెడ్డి, సీఐటీయూ ఉపాధ్యక్షుడు బాలాజీ పాల్గొన్నారు.



# బాసర పండితుడికి అరుదైన అవకాశం

- కంచి కామకోటి సరవజ్ఞ 71వ పీఠం ఉత్తరాధికారిగా ఎంపిక

**ముథోల్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నవరానికి చెందిన ఎస్వీఎస్ఎస్.గణేశశర్మ ఋగ్వేద వేదపండితుడు. తన గురువు వద్ద ఋగ్వేదాన్ని అభ్యసించి బాసర శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఋగ్వేద పారాయణ దారుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆయనకు అరుదైన అవకాశం దక్కింది. కంచికామకోటి సర్వజ్ఞ పీఠం 71వ ఉత్తరాధికారి గా ఎంపిక య్యారు. ఈనెల 30న అక్షయతృతీయ రోజున బాధ్యతలు స్వీకరించనున్నారు. గణేశ్ శర్మ ఎంపికపై బాసర ఆలయ వైదిక బృందం హర్షం వ్యక్తం చేసింది.



విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి
జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా
సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు,
మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## 28 నుంచి రాష్ట్రస్థాయి మహిళల

# హ్యాండ్ బాల్ పోటీలు

- హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్ వెల్లడి

**మందమర్రి, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

ఈ నెల 28, 29, 30వ తేదీల్లో మందమర్రి పట్టణంలోని సింగరేణి హైస్కూల్ మైదానంలో రాష్ట్రస్థాయి మహిళల హ్యాండ్ బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పోటీల్లో సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొంటారని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరఫున 20 మంది ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన జట్టు గుజరాత్‌లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కోశాధికారి రమేష్ రెడ్డి, కోచ్ అరవింద్ పాల్గొన్నారు.



## కొలువుదీరిన అడెల్లి శ్రీ పోచమ్మ

# ఆలయ పాలక మండలి



**సారంగాపూర్, ఏప్రిల్ 25 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ప్రసిద్ధి గాంచిన అడెల్లి శ్రీ మహా పోచమ్మ దేవాలయం నూతన ఆలయ అధ్యక్షుడుగా సింగం బోజా గౌడ్ ఆలయ కార్యవర్గ సభ్యులు శుక్రవారం ఆలయ ఈవో రమేష్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు గారు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన పాలకవర్గ సభ్యులకు శాలువాతో సత్కరించారు . అనంతరం శ్రీహరి రావు మాట్లాడుతూ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం మహా పోచమ్మ దేవాలయ అభివృద్ధికి సేవా కార్యక్రమాలకు భక్తుల సౌకర్యాలు మెరుగుపరచడం లో పాలకవర్గ సభ్యులు తోపాటు అధ్యక్షులు ముందుండాలని సూచించారు. ఎలాంటి అసౌకార్యాలు కల్పించకుండా భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది,మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్ రెడ్డి ,బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య,సాయి బాబా ఆలయ చైర్మన్ గంగోని బురాజ్,దాసరి రమేష్ ,సత్యపాల్ రెడ్డి ,కొట్టె శేఖర్ ,ముత్యం రెడ్డి, సతీష్, శ్రీకాంత్, రవి కుమార్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.